

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శుక్రవారం 31 అక్టోబరు 2025 పేజీలు 8


# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

## - కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్,సూర్య ప్రతినిధి :** మొంథా తుపాన్ ప్రభావం తో వర్షాల దృష్ట్యా కలెక్టర్ కార్యాలయంలో 24 గంటలు పని చేసేలా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు,జిల్లా అధికారులతో మొంథా తుఫాను ప్రభావం సహాయక చర్యలు, తదితర పై అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా, డివిజన్,మండల, గ్రామస్థాయి అధికారులు, సిబ్బంది తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు,ప్రజలకు అందుబాటులో ఉండాలని, అనుమతి లేకుండా ఎవరు సెలవుపై వెళ్లకూడదని,విధులకు గైర్హాజరు కావద్దని, వారి కార్య స్థానాలలోనే ఉండాలని చెప్పారు. వర్షాలు,సంబంధిత సమాచారానికై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కంట్రోల్ రూమ్ 24 గంటలు పని చేస్తున్నదని, వర్షాలకు సంబంధించి కంట్రోల్ రూమ్ లోని ఫోన్ నెంబర్ 08542 241165 నంబర్ కు సమాచారం అందించాలని తెలిపారు. జిల్లా అధికారులతో పాటు, డివిజన్, మండల క్షేత్రస్థాయిలో అందరు అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలి. అధికారులు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండి వర్షాల వలన ప్రాణ,పశు,ఆస్తి నష్టం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆదేశించారు. సాగు నీటి శాఖ అధికారులు నీటి వనరులు,చెరువులు నిండి గ్రామాల్లో ప్రవహించే అవకాశం ఉందని,ప్రతి



రోజు మానిటరింగ్ చేయాలని అన్నారు. లోతట్టు ప్రాంతాలు, లో లెవెల్ కాజ్ వే లు, బ్రిడ్జిలు చెరువులు, వాగులు, వంకలు, కల్వర్టులు, నీటి వనరుల వద్ద సిబ్బందిని ఉంచాలి. కల్వర్టులు కాజ్ వే లు పొంగి ప్రవహిస్తున్న చోట ప్రజలు వాటిని దాటి వెళ్లేందుకు అంగీకరించకుండా బారికేడ్లు ఏర్పాటు చేయాలి .ఇతర మార్గాల గుండా వెళ్లేలా డైవర్ట్ చేయాలి. చెరువులు, కుంటలు తెగిపోకుండా, పొలాలు నీట మునిగిపోకుండా ఇంజనీరింగ్ అధికారులు, వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలి, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే విధంగా అవసరమైదా వాహనాలను సిద్ధంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పోలీస్ ,ఇరిగేషన్, రెవెన్యూ, ఆర్ అండ్ బి, మెడికల్ అండ్ హెల్త్ విద్యుత్తు తదితర శాఖలు ఒకరికొకరుతో సమన్వయంతో పనిచేయాలి. వర్షాలు ,నష్టాలకు సంబంధించి తక్షణమే స్పందించే విధంగా బృందాలు ఏర్పాటు చేసుకోవాలి. డివిజన్, మండల స్థాయి అధికారులు తుఫాను నష్టం వివరాలను ఎప్పటికప్పుడు కంట్రోల్ రూమ్ కు తెలియజేయాలి. ఏదైనా పెద్ద సంఘటన సంభవించినప్పుడు తక్షణమే ఫోన్ ద్వారా తెలియజేస్తూ, రాతపూర్వకంగా నివేదికలను పంపించాలి. అనుమతి లేకుండా ఎవరు సెలవుపై వెళ్లవద్దని, విధులకు గైర్హాజరు కావద్దని ఆమె ఆదేశించారు. వర్షం తర్వాత నాలాలలో మున్సిపల్ సిబ్బంది చెత్త,ప్లాస్టిక్ తొలగించాలని,నీరు నిల్వ లేకుండా చూడాలని సూచించారు.ఇండ్లు దెబ్బతింటే వెంటనే సమాచారం అందించి చర్యలు తీసుకోవాలని అన్నారు.పంట నష్టం వివరాలను వెంటనే అంద చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. వర్షాల లో వరి కోతలు చేయ వద్దని వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు.ధాన్యం తడవకుండా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వర్షాల వలన వచ్చే వ్యాధుల తో వచ్చే రోగులకు తగిన వైద్య చికిత్స అందించాలని అన్నారు. వర్షాల దృష్ట్యా వాతావరణ సూచనలు తెలుపుతూ ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు ,చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశం లో ఎస్.పి.డి.జానకి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అకస్మికంగా తనిఖీ

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**పెబ్బేరు సూర్య న్యూస్ :** పెబ్బేరు మండల కేంద్రంలో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం పనులు శరవేగంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి గురువారం అకస్మికంగా తనిఖీ చేశారు కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ నూతనంగా నిర్మిస్తున్న ముప్పై పడకల ఆసుపత్రి స్థలం తో పాటు నిర్మాణ మ్యాప్ ను పరిశీలించి





ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు.నూతన భవన నిర్మాణ పనులు చేపడుతున్న నేపథ్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పక్కన ఉన్న భవనాల్లోకి తరలించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించి వేగంగా భవన నిర్మాణం పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ వైద్యాధికారులతో మాట్లాడుతూ రోగులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. డెంగ్యూ పరీక్షలు కొనసాగించాలని సూచించారు. అదేవిధంగా, టీబీ స్క్రీనింగ్, డయాబెటిస్ స్క్రీనింగ్ వివరాలను హెల్త్ యాప్ లో అప్డేట్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో, ఇతర వైద్యాధికారులు తదితర అధికారులు పాల్గొన్నారు.

# పేదలకు మెరుగైన వైద్యం అందించాలి

## - కలెక్టర్ సిక్తా పట్నాయక్





**మద్దూరు సూర్య న్యూస్ :** పెద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. గురువారం మద్దూరు లోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని, జడ్పీ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ప్రభుత్వ ఆసుపత్రిలోని సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్య సిబ్బంది హాజరు స్టాక్ రిజిస్టర్ మందుల స్టాకు తదితర అంశాల గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకు న్నారు. వైద్య సేవలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకు న్నారు. ఓపి ఎన్ని వస్తున్నాయ ని అడిగారు. ఆస్పత్రిలోని వివిధ విభాగాలను కలెక్టర్ పరిశీలించి పరిశుభ్రత పై మాట్లాడుతూ ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలన్నారు. వైద్యులు వైద్య సిబ్బంది సకాలంలో హాజరై రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాల న్నారు. 30 ఏళ్లు పైబడిన వారందరికీ స్క్రీనింగ్ చేయా లని సూచించారు. ఓపీ రిజిస్టర్ ప్రకారం 95 మంది రోగులకు 75 మందికి మాత్రమే మందులను ఇచ్చారని కలెక్టర్ ప్రశ్నించగా 75 మందికి మాత్రమే మందులు అవసరమని, మిగతా వారు కేవలం వైద్య పరీక్షలు మాత్రమే చేసుకున్నారని ఫార్మాసిస్టు తెలిపారు. అనంతరం కలెక్టర్ జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా బోధనా అంశాల గురించి విద్యార్థులతో మాట్లాడుతూ క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. విద్యార్థుల సమ్మెటివ్ అసిస్మెంట్ పరీక్షలను జరుగుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను పరీక్షలు ఏ విధంగా రాస్తున్నారు అని అడిగారు.విద్యార్థులకు అందించే భోజనం సదుపాయల పై ఆరా తీశారు. విద్యార్థులకు ఫుడ్ సేఫ్టీ ముఖ్యమని విద్యార్థులకు భోజనం అందించక ముందు కమిటీ ద్వారా టేస్ట్ చేయాలన్నారు. మెస్ కమిటీ ఫాం చేశారా? మెస్ కమిటీలో ఎంత మంది విద్యార్థులు ఉపాధ్యాయులు ఉన్నారని ప్రతి ఒక్కసారి రిజిస్టరును కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం అందించాలన్నారు. లార్నింగ్ ఇంప్రుమెంట్ ప్రోగ్రాం పై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. వెనుక బడిన సి డి గ్రూప్ విద్యార్థులకు స్పెషల్ క్లాసులు తీసుకోవాలన్నారు.ఎఫ్ ఆర్ ఎస్ ద్వారా విద్యార్థుల అటెండెన్స్ కు , జనరల్ రిజిస్టర్ కు తేడా ఉండడంపై ఆమె అసహనం వ్యక్తం చేశారు. ఏ జీ ఆర్ రిజిస్టర్, అకాడమిక్ గైడెన్స్ రిజిస్టర్ లో విధిగా అన్ని వివరాలు ఉండాలన్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండ పాఠశాలకు వచ్చేటట్లు

మిగతా 2లో

## పేదలకు మెరుగైన వైద్యం అందించాలి కలెక్టర్ సిక్తా పట్నాయక్

(మొదటి పేజీ తరువాయి)



చూడాలన్నారు. 800 వందల పైచిలుకు విద్యార్థులు ఉన్న పాఠశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. ఎం ఎం ఎం ఎస్ కు ఎంతమంది సిద్ధం అవుతున్నారనీ, లైబ్రరీ లో ఎన్నిరకాల పుస్తకాలు ఉన్నాయని పార్ట్ 1 బుక్స్ వచ్చాయా ? పార్ట్ 2 బుక్స్ అందాయా అని కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ల్యాబ్ లో పరికరాల పై ఆరా తీశారు. విద్యార్థులతో మాట్లాడి ఉపాధ్యాయులు ఎలా బోధిస్తున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. స్పోర్ట్స్ లో ఏయే ఆట వస్తువులు ఉన్నాయని అడగగా వాలి బాల్, ఫుడ్ బాల్ మరియు బ్యాట్, చెస్, ఆటవస్తువులు ఉన్నాయని రోజూ ఆడుతామని కలెక్టర్ కు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు పాఠశాలకు మరుగుదొడ్లు అవసరమని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించిన ఆమె శాంక్షన్ చేయిస్తా అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డా.ఎం గోవిందా రాజు,జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారి శ్రీనివాస్, సి ఎం ఓ రాజేందర్ కుమార్, మధ్యాహ్న భోజన పథకం ఇంచార్జ్ యాదయ్య మండల విద్యాశాఖ అధికారి బాల కిష్టప్ప,పాఠశాల ప్రధానోపాధ్యాయులు సవిత పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు దెబ్బతిన్న శ్రీశైలం జాతీయ రహదారి శరవేగంగా పునరుద్ధరిస్తున్న అధికారులు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వెళ్లాలని సూచన



**ఉప్పునుంతల, సూర్య న్యూస్:** రెండు రోజులుగా కురుస్తున్న ఎడతెరిపిలేని భారీ వర్షాల ప్రభావంతో నాగర్‌కర్నూలు జిల్లా ఉప్పునుంతల మండలంలోని లతీపూర్ సమీపంలో శ్రీశైలం%-%హైదరాబాద్ జాతీయ రహదారి తీవ్రంగా దెబ్బతింది. డిండి వాగు ఉప్పొంగి ప్రవహించడంతో వరద తాకిడికి రహదారికి కోత ఏర్పడి కల్వర్టు పూర్తిగా తెగిపోయింది.దీంతో రెండు వైపులా వాహన రాకపోకలు నిలిచిపోయి, వందలాది వాహనాలు అటు ఇటు నిలిచిపోయాయి. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమాచారం అందుకున్న అధికారులు, పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించి, రహదారి పునరుద్ధరణ పనులను శరవేగంగా ప్రారంభించారు. ప్రజలు అవసరమైతే తప్ప ప్రయాణం చేయకూడదని అధికారులు హెచ్చరించారు. శ్రీశైలం వెళ్లే వాహనదారులు కొండారెడ్డిపల్లి%-%దిండి%-%చింతపల్లి%-%హాజీపూర్ మార్గాల ద్వారా ప్రయాణించాలని సూచించారు.

## నవంబర్ 15 న ప్రత్యేక లోక్ అదాలత్

**పాలమూరు సూర్య న్యూస్:** నవంబర్ 15న ప్రత్యేక లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కోర్టు ఇంచార్జి న్యాయమూర్తి కళ్యాణ్ చక్రవర్తి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ప్రత్యేక లోక్ అదాలత్ లో సివిల్ కేసులు, వివాహ సంబంధిత కేసులు, మోటార్ ప్రమాద క్లైములు, చెక్ బౌన్స్ కేసులు, ఇతర రాజీ పడదగిన క్రిమినల్ కేసులను పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. కక్షిదారులు అధిక సంఖ్యలో పాల్గొని కేసులు పరిష్కారం చేసుకోవాలని ప్రకటన ద్వారా సూచించారు.

## డిండి వాగులో చిక్కుకున్న దంపతులను రక్షించిన పోలీసులు



**ఉప్పునుంతల, సూర్య న్యూస్:** మొంథా తుఫాన్ బీభత్సంతో నాగర్‌కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలంలో డిండి వాగు ఉధృతంగా ప్రవహించింది. ఈ వాగు ఉప్పొంగడంతో లతీపూర్ గ్రామానికి చెందిన గొర్రెల కాపరి దంపతులు మధ్యలో చిక్కుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని రక్షణ చర్యలు చేపట్టారు.డీఎస్పీ పల్లె శ్రీనివాసులు, సీఐ నాగరాజు, ఎస్ఐ వెంకట్ రెడ్డి, కానిస్టేబుల్ లింగం, లస్కర్ నాయక్ తదితరులు చాకచక్యంగా తాడుల సాయంతో దంపతులను సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. అనంతరం వారికి ఆహారం అందించి సురక్షితంగా వారి ఇంటికి చేర్చినట్లు పోలీసులు తెలిపారు.వాగులో ప్రాణాపాయం నుండి రక్షించిన పోలీసుల చాకచక్యం, మానవత్వం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

## విద్యతోపాటు క్రమశిక్షణ సామాజిక విలువలు నేర్చుకోవాలి...

**- అల్లంపూర్ సివిల్ కోర్టు జడ్జి మిథున్ తేజ.**

**ఉండవెల్లి సూర్య న్యూస్ :** విద్యార్థిని విద్యార్థులు విద్యతోపాటు క్రమశిక్షణ క్రీడలు సామాజిక సేవ వంటివి పెంపొందించుకోవాలని అల్లంపూర్ సివిల్ కోర్ట్ జడ్జి మిథున్ తేజ అన్నారు. గురువారం మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించే అక్కడ విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాళంలోనూ విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి విద్యతోపాటు క్రమశిక్షణ క్రీడల్లో నైపుణ్యత కలిగి ఉండాలని వారు పేర్కొన్నారు. అనంతరం వంట గదులు తరగతి గదులు బెడ్ రూము స్నానపు గాజులు పర్యవేక్షణ చేసి పరిశీలించారు. విద్యార్థినిల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు అధ్యాపకులతో విద్యా బోధనలు విద్యార్థులకు అర్థమయ్యే విధంగా చెప్పే విధానాన్ని గురించి అడిగి తెలుసుకున్నారు. వీలైనంత వరకు సులువు పద్ధతిలోనే బోధించాలని వారు పేర్కొన్నారు ఈ సందర్భంగా కస్తూర్బా గాంధీ ప్రిన్సిపాల్ ప్రమీల ఉపాధ్యాయులు సీనియర్ న్యాయవాదులు నారాయణరెడ్డి న్యాయవాదులు సిబ్బంది అధ్యాపక బృందం సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## అదనపు కట్నం కోసం భర్త వేధింపులు

**నవాబుపేట్ సూర్య న్యూస్:** అదనపు కట్నం కోసం భర్త వేధిస్తున్నాడని బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కాకర్లపహాడ్ గ్రామానికి చెందిన దండు మానస(22)కు ఇదే గ్రామానికి చెందిన గడ్డమీది హన్మంతు(23)తో గత నాలుగు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది.వివాహ సమయంలో హన్మంతుకు రూ. 2లక్షలు,ద్విచక్ర వాహనం కట్నంగా ఇవ్వడం జరిగింది. వీరికి ఒక బాబు కలదు.కాగా గత సంవత్సరం నుండి అదనపు కట్నం తేవాలని హన్మంతు,భార్య మానసను మానసికంగా శారీరకంగా వేధించడం చేస్తున్నాడని,ఈనెల 29వ తేదీనరూ.5లక్షలు తీసుకురావాలని మానసను మెడ పట్టి ఇంటి నుంచి గెంటేసాడని,గురువారం మానస ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై విక్రమ్ తెలిపారు.

## అచ్చంపేట మండలం మర్లపాడు తండా ప్రజలను అన్ని విధాలుగా ఆదుకుంటా

**- రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తా. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.**





**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట మండలం మర్లపాడు తండాకు చెందిన ప్రజలు వరద ప్రభావిత ప్రాంతంలో చిక్కుకొని సర్వం కోల్పోయారు. స్థానిక అధికారులు నాయకులతో కలిసి మాట్లపాటు తండాను టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సందర్శించి వరద బాధితులను పరామర్శించి. నష్టపోయిన వారందరి కూడా అన్ని విధాలుగా ప్రభుత్వపరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.తుఫాను కారణంగా భారీ వర్షాలు కురుస్తున్న వేళ ప్రజలందరూ కూడా అప్రమత్తంగా ఉంటూ ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని, ఈ సందర్భంగా ప్రజలకు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు,ప్రజలు , బాధితులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలు సహకరిస్తే క్షయ వ్యాధి నివారణ సులభం...

**- గంగారంలో క్షయ వ్యాధి నిర్ధారణ ప్రత్యేక శిబిరం..**

**- లట్టుపల్లి వైద్యాధికారి డాక్టర్ టీ.ప్రసన్న..**

**బిజినాపల్లి సూర్య న్యూస్ :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాను సారం లట్టుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా గురువారం నాడు గంగారం గ్రామంలో నిర్వహిస్తున్న క్షయ వ్యాధి నిర్ధారణ ప్రత్యేక శిబిరాన్ని వైద్యాధికారి డాక్టర్ టి. ప్రసన్న ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, బరువు తగ్గడం,ఆకలి మందగించడం పలు వ్యాధి లక్షణాలతో ఉన్నవారిని ప్రత్యేకంగా తెమడ పరీక్షలు,ఎక్స్ -రే పరీక్షలు నిర్వహించి క్షయ వ్యాధి నిర్ధారణ చేయడం సులభమని అన్నారు. బిజినపల్లి మండల పరిధిలోని గంగారం ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరంలో ఈ రోజు ప్రత్యేక టి.బి. రోగనిర్ధారణ శిబిరాన్ని నిర్వహించారు. భారతీయ స్టేట్ బ్యాంక్ వారి నిధులతో భవిష్య భారత్ వారి ఆధ్వర్యంలో టీవీ స్క్రీనింగ్ పరీక్షలు వైద్య సిబ్బంది నిర్వహించారు. శిబిరంలో 116 మందిని సాధారణ పరీక్షలతో పాటు ప్రత్యేక పరీక్షలు నిర్వహించగా అనుమానిత 32 మంది తేమడ పరీక్షలు పంపారు. అనుమానిత రోగులందరికీ ప్రత్యేకంగా ఎక్స్-రే లు తీశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ తేజస్విని, డాక్టర్ పవన్ కుమార్, ఆరోగ్య కార్యకర్తలు జి. నగేష్, జాకియా బేగం, వైద్యసిబ్బంది సాజిద్ అలీ, అమన్, చందు, ఖలీల్ , ఆశా కార్యకర్తలు,వివిధ గిరిజన తండా రోగులు పాల్గొన్నారు.



## కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల జాతీయ రహదారి నీటి ప్రవాహానికి కొట్టుకు పోయింది.

**- ఏబీవీపీ జిల్లా కార్యదర్శి బలముల ప్రేమ్ కుమార్.**







అచ్చంపేట సూర్య న్యూస్ : ఎస్ ఎస్ ఆర్ కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వల్ల జాతీయ 765 రహదారి నాణ్యత లేకుండా నిర్మించడంతో భారీ వర్షం కురవడంతో ప్రవాహానికి రోడ్డు కూలిపోవడం జరిగిందని,అఖిల భారత విద్యార్థి సమైక్య నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి బలుమల ప్రేమ్ కుమార్ అన్నారు.నాగర్ కర్నూల్ మరియు నల్లగొండ జిల్లాలకు రహదారి పరిధిలో గత వారం రోజులుగా అత్యధిక వర్షపాతం నమోదయిందని. దీని ఫలితంగా వాగులు, వంకలు, చెరువులు, బండాలు మరియు నదులు తీవ్ర ప్రవాహంలో ఉన్నాయి, ప్రభుత్వం రూల్స్ ప్రకారం గా పది సంవత్సరాలకు ఒకసారి రోడ్డు పరిశీలన అనేది రోడ్ కాంట్రాక్టర్ చేయాలి కానీ 10 సంవత్సరాలు పూర్తికాక ముందే రోడ్డు ఈ విధంగా నాశనం కావడం జరిగిందని దీనికి పూర్తి బాధ్యత నేషనల్ హైవే కాంట్రాక్టర్, మరియు ప్రభుత్వమే వహించాలని డిమాండ్ చేశారు. ఈ యొక్క రహదారి కూలిపోవడం వల్ల విద్యార్థులు విద్యాభ్యాసం అభ్యసించానికే తీరని లోటు అని అఖిల భారత విద్యార్థి సమైక్య తెలిపారు. తక్షణమే ఈ ఒక్క రహదారిని బాగు చేయాలని అని డిమాండ్ చేశారు, ఇది కేవలం ఎస్ ఎస్ ఆర్ కాంట్రాక్టుల వైఫల్యం అని అన్నారు.ఒక వారం రోజుల కురిసిన వర్షానికి ఈ విధంగా నేషనల్ హైవే ధ్వంసం కావడం దీనివల్ల విద్యార్థులు విద్య దూరం కావడం జరుగుతుందని, ప్రభుత్వము తక్షణమే ఈ యొక్క జాతీయ రహదారిని బాగు చేసే విధంగా ఉండాలని డిమాండ్ చేశారు, ఎస్ ఎస్ ఆర్ కాంట్రాక్టుల మీద క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థి నాయకులు ఫాసిన్, సందీప్, శివ, అరవింద్, నవీన్ తదితరులు పాల్గొన్నారు. అఖిల భారత విద్యార్థి సమైక్య నాగర్ కర్నూల్ జిల్లా సమితి సూచన ప్రజలకు విద్యార్థులకు ముంపు నీటిలో గాని, ప్రవహిస్తున్న వాగులలో గాని దాటేందుకు ప్రయత్నించవద్దు. అవసరం లేని ప్రయాణాలు, ముఖ్యంగా రాత్రి వేళల్లో, చేయవద్దు. పిల్లలు మరియు వృద్ధులు నీటి దగ్గరికి వెళ్లకుండా జాగ్రత్త పడాలి. వాహనదారులు నెమ్మదిగా నడపాలిబీ నీరు నిలిచిన లేదా దెబ్బతిన్న రహదారులను దాటవద్దు. రైతులు, పశువుల కాపరులు చెరువులు లేదా వాగుల దగ్గర పని చేయరాదు. చెట్లు పడిపోవడం, గోడ కూలిపోవడం, విద్యుత్ తీగలు తెగిపోవడం, లేదా ముంపు పరిస్థితులు గమనించిన వెంటనే సమాచారం ఇవ్వండి, ప్రజలు పోలీస్ మరియు రెవెన్యూ శాఖలతో సహకరించాలి, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలి.

## మైనార్టీ రెసిడెన్షియల్ కాలేజీని ఆకస్మిక తనిఖీ చేసిన రషీద్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్** : నారాయణ పేట జిల్లా కేంద్రంలోని మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలను జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి ఎం . ఎ.రషీద్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో ఉపన్యాసకుల, విద్యార్థుల, సిబ్బంది హాజరు రిజిస్టర్‌లను క్షుణ్ణంగా పరిశీలించారు. కళాశాలలోని తరగతి గదులకు వెళ్ళి బయోలాజి, మ్యాథ్స్ క్లాసులను పర్యవేక్షించారు. అంతకు ముందు ఆయన కళాశాల వంట గది, స్టోర్ రూమ్, నిత్యావసర సరకులు,కూరగాయలు, పాలు, గుడ్లను పరిశీలించి, కాల పరిమితి తీరిన పాలను వినియోగించ వద్దని వంట ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. బియ్యం బస్తాలలో బియ్యం చూసి, ఏ రోజుకారోజు బియ్యం శుభ్రం చేసిన తర్వాతనే అన్నం వండాలని వంట మనుషులకు తెలిపారు. మెనూ పాటించాలన్నారు. వంట గదిని, వంట పాత్రలను, అలాగే వంటగది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు.

## భార్యను చంపిన వ్యక్తికి యావ జీవకారాగారా శిక్ష

**బిజినపల్లి సూర్య న్యూస్** : 2022 సంవత్సరంలో భార్యను చంపిన వ్యక్తికి యావజ్జీవ కారాగార శిక్షతోపాటు 1000 రూపాయల జరిమానా వీధిస్తూ నాగర్ కర్నూల్ జిల్లా జడ్జి ఈ రోజు తీర్పు ఇవ్వనైనది. ఈ కేసుకు సంబంధించి వివరాలు బిజినేపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ ఉమర్ కూతురైన జహీదా బేగం ను రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఆలూరు గ్రామస్తుడైన అబ్దుల్ నబి కి ఇచ్చి ఇరు కుటుంబాల పెద్దమనుషుల సమక్షంలో కట్న కానుకలిచ్చి (9) సంవత్సరాల క్రితం పెళ్లి చేసినారు వారికి నలుగురు సంతానము కూడా కలిగినారు కానీ భర్త తరచుగా అదనపు కట్నం గురించి కొట్టుచుండేవాడు అట్టి దెబ్బలను తట్టుకోలేక జహీదాబేగం వారి తల్లి గారి గ్రామం బిజినేయపల్లికి వచ్చి ఉన్నది కొన్ని రోజుల తర్వాత ఆమె భర్త అబ్దుల్ నబీ బిజినేయపల్లి కి వచ్చి నాది తప్పు నేను ఇప్పటినుంచి మీ బిడ్డను కొట్టను తిట్టను మంచిగా చూసుకుంటాను అని అందరితోన్న అడిగి నేను కూడా ఇక్కడే ఉంటాను నాకు కూడా మీరు ఏదైనా పని చూపియండి అని నమ్మించి 15 రోజుల తర్వాత రాత్రి రెండు గంటలకు భార్యాభర్తలు మరియు వారి నలుగురు పిల్లలు కలిసి ఇంట్లో పండుకొని ఉండగా అబ్దుల్ నబీ జహీదా బేగం ను కత్తితో తొడ పైన నడుము పైన నరికి చంపినాడు ఇట్టి కేసు సాక్షులను క్రమం తప్పకుండా కోర్టు హెడ్ కానిస్టేబుల్ చిన్నా నాయక్ మరియు పిసి రమేష్ అడిషనల్ పి పి హైమద్ అలీ ముందు ప్రవేశపెట్టడం జరిగినది. వాటి కేసులోనే సాక్షులను జిల్లా జడ్జి కేసు యొక్క వివరాలను సాక్షులను అడిగి తెలుసుకునే పై శిక్షను ఖరారు చేయని బిజినపల్లి ఎస్ ఐ శ్రీనివాసు తెలిపారు.

## మొంథా తుఫాన్ ప్రభావిత గ్రామాల్లో పంట నష్టం నమోదు కార్యక్రమం ప్రారంభం



**ఉప్పునుంతల, సూర్య న్యూస్:** మొంథా తుఫాన్ ప్రభావంతో మండలంలోని పలు గ్రామాల్లో రైతుల పంట పొలాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో మండల వ్యవసాయ అధికారి రమేష్ ఆధ్వర్యంలో ఏఈఓ అధికారులు సూర్య తండా, వెల్టూరు, లక్ష్మాపూర్, మామిళ్లపల్లి గ్రామాల్లో పత్తి, వేరుశెనగ, వరి, మొక్కజొన్న పంటలను పరిశీలించారు.నష్టం వాటిల్లిన పంటలను రైతులతో కలిసి పంట నష్టం నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రమేష్ మాట్లాడుతూ, “పంట నష్టం నమోదు పారదర్శకంగా జరుగుతుంది. రైతులు తమ పొలాల్లో నిలిచిన నీటిని వెంటనే తొలగించుకోవాలి. వ్యవసాయ శాఖ సూచనలు తప్పనిసరిగా పాటించాలని” సూచించారు. ఈ కార్యక్రమంలో పిరటోనిపల్లి క్లస్టర్ ఏఈఓ సుమతి, వెల్టూరు ఏఈఓ చిన్న నాయక్, ఉప్పునుంతల ఏఈఓ మంజుల, మామిళ్లపల్లి ఏఈఓ మహేష్ కుమార్, మర్రిపల్లి ఏఈఓ లక్ష్మీరాగా, సంధ్య, పెనిమిళ్ల ఏఈఓ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ముంపు కాలనీలు పరిశీలన - భాధితులకు భరోసా కల్పించిన అధికారులు



ఉప్పునుంతల, సూర్య న్యూస్: ఉప్పునుంతల మండలంలోని ఉప్పునుంతల గ్రామ పంచాయతీ పరిధిలోని మడ్డెమోనిపంపు కాలనీలో ముంపుకు గురైన ఇండ్లను అధికారులు గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో ఎడ్ల వరుణ్ తేజ్, ఎంఆర్ఓ అద్దంకి సునీత భాధిత కుటుంబాలను పరామర్శించి భరోసా కల్పించారు. అలాగే గ్రామ పంచాయతీ లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని పరిశీలించి, అవసరమైన సౌకర్యాలను సమకూర్చాలని సూచించారు.అధికారులు గ్రామ పంచాయతీ సిబ్బందికి వెంటనే శానిటేషన్ పనులు చేపట్టాలని, చెత్త, నీరు నిల్వలు తొలగించి పరిసరాలను శుభ్రపరచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, రెవెన్యూ అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## డి టి ఓ కార్యాలయ నూతన భవన నిర్మాణానికి భూమి పూజ



**నాగర్ కర్నూల్ ప్రతినిధి సూర్య:** నాగర్ కర్నూలు జిల్లా రవాణా శాఖ అధికారి కార్యాలయ నూతన భవన నిర్మాణానికి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎమ్మెల్సీ కూచకుల దామోదర్ రెడ్డి గురువారం మధ్యాహ్నం భూమి పూజ చేశారు. ప్రస్తుతం నాగర్ కర్నూల్ పట్టణానికి దూరంగా మల్కాపూర్ గేటు వద్ద కొనసాగుతున్న రవాణా శాఖ అధికారి కార్యాలయం జిల్లా ప్రజలకు అందుబాటులో లేకుండా పోయింది దీన్ని దృష్టిలో ఉంచుకొని పట్టణ సమీపంలో కలెక్టర్ ఎస్పీ మహిళా సమాఖ్య పోలీస్ పరేడ్ గ్రౌండ్ ఇతర ప్రభుత్వ భవన సముదాయాల సమీపంలో నూతన డిటిఓ కార్యాలయ భవన నిర్మాణానికి ఎమ్మెల్సీ కూచికుల దామోదర్ రెడ్డి భూమి పూజ చేశారు. రెండు ఎకరాల స్థలంలో 50 లక్షల రూపాయల వ్యయంతో ఈ నూతన భవనాన్ని నిర్మిస్తున్నారు.

నాగర్ కర్నూల్ నూతన రవాణా శాఖ అధికారి భవన నిర్మాణానికి స్థల కేటాయింపుకు ఎన్నో అడ్డంకులు ఏర్పడ్డాయి నూతన భవన నిర్మాణానికి స్థల కేటాయింపుకు కల్పించిన అన్ని అడ్డంకులను ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి.

కాసులకు కోసం కక్కుర్తి? : నాగర్ కర్నూల్ నూతన జిల్లాగా ఏర్పడ్డ వెంటనే వియ్యాలవాడ సమీపంలో ప్రైవేట్ భవనంలో ఈ డిటిఓ కార్యాలయాన్ని ప్రారంభించారు అనంతరం నాగర్ కర్నూల్ నుండి తాడూరు వెళ్లే దారిలో మల్కాపూర్ గేటు వద్ద రియల్ ఎస్టేట్ వ్యాపారులు వెంచర్ చేశారు దాని డిమాండ్ కోసం కొందరు అధికారులు ప్రజాప్రతినిధులు ఇతరులతో కుమ్మక్కై కొంత స్థలాన్ని ఉచితంగా ఇచ్చి డిటిఓ కార్యాలయ భవన నిర్మాణం ఏర్పాటు అయ్యేలా చూశారు ఇది ప్రజలకు అందుబాటులో లేకపోవడంతో కేవలం ముడుపుల ఆశతోనే అక్కడ కార్యాలయం ఏర్పాటు చేశారన్న విమర్శలు వెల్లువెత్తాయి. జిల్లా ప్రజలకు అందుబాటులో లేకపోవడమే కాక చినుకు పడితే ఆ కార్యాలయానికి వెళ్లే దారి బురదమయంగా మారుతుంది. ఇటీవల కురిసిన వర్షాలకు నీరు చేరి కార్యాలయం వెళ్లే దారి లేకపోవడంతో బుధవారం పూర్తిగా వాహన రిజిస్ట్రేషన్లు ఇతర కార్యాలయ కార్యకలాపాలు నిలిపివేశారు. అంటే ఎంత దుస్థితిలో ఈ భవనం ఉండేది అన్న విషయం స్పష్టం అవుతుంది. పెట్టకేలకు రియల్ వ్యాపారుల చెర నుండి విముక్తి చేస్తూ గురువారం అందరికీ అందుబాటులో ఉండేలా నూతన భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి. ప్రభుత్వ భూమిని డిటిఓ కార్యాలయానికి కేటాయిస్తున్న పత్రాలను నాగర్ కర్నూల్ డిటిఓ చిన్న బాలుకు ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి సమక్షంలో సంతకాలు చేసి అందజేశారు. ఈ నిర్మాణాన్ని అడ్డుకునేందుకు సైతం అధికార వ్యాపార వర్గాల్లో జరిపిన యత్నాలను ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు బద్దలు కొట్టి ప్రజలకు డిటిఓ కార్యాలయాన్ని అందుబాటులోకి తేవడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది





## భారీ వర్షం కారణంగా లోతట్టు బ్రిడ్జి ఉండటంతో రాకపోకలు బంద్.

**- బ్రిడ్జి ఎత్తు పెంచాలి.**



**అచ్చంపేట సూర్య న్యూస్** : అచ్చంపేట మండలం బల్మూర్ మండల కేంద్ర సమీపంలో భారీ వర్షాల కారణంగా లోతట్టు బ్రిడ్జి ఉండడంతో వరద దాటికి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. బ్రిడ్జి ఎత్తను పెంచి రాకపోకలకు లేకుండా చూడాలని అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు నుండి అచ్చంపేటకు వెళ్ళు మార్గంలో పోలీస్ స్టేషన్ దాటంగానే బ్రిడ్జి వద్ద భారీ వర్షం రావడం వలన రాకపోకలు నిలిచి ఇరువురు గ్రామ ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడ్డారని బ్రిడ్జి ఎత్తు పెంచి నిర్మాణం చేపడితే రహదారి గుండా పోయే వారికి అంతరాయం లేకుండా ఉంటదని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎం శంకర్ నాయక్ అన్నారు. బల్మూరు గ్రామము సమీపంలోని పోలీస్ స్టేషన్ దాటంగానే ఉన్న బ్రిడ్జిని గురువారం సందర్శించి సిపిఎం నాయకులు లోతట్టు పరిశీలించారు. బ్రిడ్జి తక్కువ ఎత్తు ఉండటంతో రాకపోకలకు అంతరాయం రోజంతా రహదారి గుండా నడవలేకపోయారని ద్విచక్ర వాహనాలు పోలేక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆ బ్రిడ్జి ఎత్తు పెంచి నిర్మాణం చేపడితే రాకపోకలకు అంతరాయం లేకుండా ఉంటదని వారు అన్నారు.బల్మూరు చెరువు నిండి అలుగు వారి చెరువు వెనకాల కాలువ లేకపోవడంతో ఎనకాల వేసుకున్న వరి పంట మొత్తం దెబ్బతిని వరి పొలాల మీదుగా వర్షపు నీరు వస్తుందని చెరువుకత్వ నుండి వచ్చే నీళ్లకు కాలువల మరమ్మత్తు చేపట్టి రైతుల పొలాలకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. అచ్చంపేట స్థానిక ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ స్పందించి సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ఎండీ. లాల్ మహ్మద్, గ్రామ కార్యదర్శి బాబర్, ఆంజనేయులు, మాసయ్య, సత్యం, చంద్రశేఖర్, రెడ్డి రైతులు తదితరులు ఉన్నారు.

## తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి.

**- ఎకరాకి 50 వేల నష్టపరిహారం చెల్లించాలి.**

**- సిపిఎం మండల కార్యదర్శి వర్గం సైదులు.**




**అచ్చంపేట సూర్య న్యూస్** : రెండు రోజుల నుంచి కురిచిన భారీ వర్షానికి రైతులు వేసుకున్న పత్తి, జొన్న, మొక్కజొన్న, వరి, పూర్తిగా దెబ్బ తినడం జరిగిందని తక్షణమే రెవెన్యూ అధికారులు సర్వే చేసి రైతులని ఆదుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఐఎం మండల కార్యదర్శి వర్ధ%శీ% సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆర్డీవో కార్యాలయంలో ఏవో పరిపాలన అధికారి ఎండి సలాం ఉద్దీన్ కి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మండల కార్యదర్శి వర్ధ%శీ% సైదులు మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టం చేసి కోతలు కోసేవేళ భారీ వర్షం రావడం వల్ల పంటలన్నీ దెబ్బతిని రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, అట్లాంటి రైతులను ప్రభుత్వము అగ్రికల్చర్ అధికారులచే సర్వేలు నిర్వహించి నష్టపోయిన రైతాంగాన్ని ఎకరాకు 50వేల చొప్పున ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వాన్ని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు.ఈ సంవత్సరము జూన్ నుంచి ఎడతెరిపి లేకుండా వస్తున్న వర్షాలకు వేసుకున్న పంటలన్ని దెబ్బతినడంతో అప్పులు తెచ్చి పెట్టుబడి చేసిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని వారు అన్నారు . రైతాంగానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చి నష్టపోయిన రైతులను పూర్తిగా ఆదుకునే విధంగా చర్యలు చేపట్టాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. రెండో పంట పల్లి వేసుకుంటే పల్లి కూడా భారీ వర్షాల మూలంగా మొలకెత్తకుండా లక్షల పెట్టుబడి నష్టపోయే పరిస్థితి ఉందని అట్లాంటి వారికి సబ్సిడీ ద్వారా విత్తనాలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఎస్. మల్లేష్, సయ్యద్, వెంకటయ్య, ఎండి.ఇస్సాక్, ఎల్లమ్మ, రాములు, నారాయణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పేటలో పోలీస్ అమరవీరుల స్ఫూర్తితో సైకిల్ ర్యాలీ



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** పోలీస్ అమరవీ రుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా నారాయణపేట జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో సైకిల్ ర్యాలీనీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ పచ్చజెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. జిల్లా పోలీస్ పరేడ్ మైదానం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ సావర్కర్ చౌరస్తా, సత్యనారాయణ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా మీదుగా సాగి, చివరగా ఎస్పీ కార్యాలయం వద్ద ముగిసింది.ఈ సందర్భం గా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రతి రోజు సైక్లింగ్ చేయడం వల్ల శరీర దృఢత్వం పెరగడ మే కాకుండా మనసుకు ఉత్తేజం లభిస్తుంది అని అన్నారు. ఆరోగ్యంగా ఉంటే విధుల్లో మరింత సమర్థతతో రాణించవచ్చు అని తెలిపారు. పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ, ఆరోగ్యాన్ని కాపాడుకునే దిశగా ఈ సైకిల్ ర్యాలీ ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినివ్వాలి అని ఎస్పీ పేర్కొన్నారు.అమరవీరుల సేవలను స్మరించుకుంటూ నిర్వహించిన ఈ కార్యక్రమలో పాల్గొన్న ప్రజలకు, విద్యార్థులకు, పోలీస్ సిబ్బందికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఈ ర్యాలీలో అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, డీఎస్పీలు నల్లపు లింగయ్య, మహేష్, సీఐ శివశంకర్, ఆర్ఐ నరసింహ, ఎస్సైలు వెంకటేశ్వర్లు, నరేష్, శివశంకర్, శ్వేత, శిరీష, కృష్ణ చైతన్య,పి ఈ టీ లు రమణ, యోగ సభ్యులు, విద్యార్థులు, మరియు ఇతర పోలీస్ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టౌన్ ఎస్సైని అభినందించిన కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్



**నారాయణ పేట టౌన్ సూర్య న్యూస్ :** మెంత తుపాన్ కారణంగా మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి హజికన్ పేటలో మట్టి ఇల్లు కూలి శిథిలాల కింద చిక్కుకున్న మహిళా ను జాగ్రత్తగా అత్యంత చాకచక్యంగా అర్ధరాత్రి సమయంలో ఎంతో సహసాపేతంగా బయటకు తీసి ఆమె ప్రాణాలకు రక్షణ కల్పించిన స్థానిక టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు ను ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ బిజెపి సీనియర్ నాయకుడు శ్యాంసుందర్ గౌడ్ మండల నాయకులు శేఖర్ గౌడ్ కలిసి ఎస్సై కి అభినందన తెలిపి పుల బొకే అందించారు.

## ఊట్కూర్‌లో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలి

**కృష్ణ-వికారాబాద్ నూతన రైల్వే లైన్‌లో ఊట్కూర్ పేరు లేకపోవడం విచారకరం**

**ఊట్కూర్ సూర్య న్యూస్ :** కృష్ణ-వికారాబాద్ నూతన రైల్వే లైన్‌లో భాగంగా ఊట్కూర్ మండలంలో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. గురువారం బిజ్వార్ గ్రామంలో స్థానిక విలేకరులతో సమావేశం నిర్వహించిన ఆయన, దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న రైల్వే కల నిజమవుతుండటంపై హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల భూ సేకరణ నిమిత్తం రూ.438 కోట్లు కేటాయించి, ప్రాజెక్టుకు ఆమోదం తెలిపిందని మహేష్ గౌడ్ తెలిపారు. అయితే 122 కిలోమీటర్ల రైల్వే మార్గానికి సంబంధించిన డీపీఆర్‌లో ఊట్కూర్ పేరు లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. కేవలం కృష్ణ, మక్తల్, నారాయణపేట, దామరగిద్ద, బాలంపేట, దౌల్తాబాద్, కొడంగల్, పరిగి, వికారాబాద్ స్టేషన్ల పేర్లే ఉన్నాయని, ఊట్కూర్ మండలంలోని గ్రామాల మీదుగా రైలు ప్రయాణించేలా తుది సర్వేలు పూర్తయ్యాయని వివరించారు. సాంకేతిక, ఆర్థిక అంశాలపై సమగ్ర డీపీఆర్ సిద్ధమై రైల్వే బోర్డుకు అందించబడిందని తెలిపారు. ఊట్కూర్ పేరు లేకపోవడం ఆందోళన కలిగించే విషయమని పేర్కొంటూ, ఎంపీ డీకే అరుణ, మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి తక్షణమే నూతన రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయుటకు కృషి చేయాలని మహేష్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాజా గౌడ్,కే.బి ఆంజనేయులు తదితరు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వర ఆలయం వద్ద పరిస్థితిని పరిశీలించిన చైర్మన్.



**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట మండల పరిధిలోని ఉమామహేశ్వరంలో బుధవారం కురిసిన భారీ వర్షాల కారణంగా ఆలయ పరిసరాల్లో కొండ చర్యలు కూలి దెబ్బతిని ఉన్న ప్రాంతాలను గురువారం ఆలయ చైర్మన్ బీరం మాధవరెడ్డి శ్రీనివాసరావు తో కలిసి పరిశీలించి నష్టాన్ని అంచనా వేశారు.యాత్రికుల భద్రత దృశ్య వెంటనే చర్యలు తీసుకోవాలని సురక్షిత ప్రాంతాల్లో పడి ఉన్న బండరాలను తొలగించాలని సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు.

# విద్యార్థులు నిత్యం క్రమశిక్షణ చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**





**పెబ్బేరు సూర్య న్యూస్ :** విద్యార్థులు నిత్యం క్రమశిక్షణ పాటిస్తూ ఏదో ఒక కొత్త నైపుణ్యాన్ని పెంపొందించుకొని, ఉన్నత స్థాయికి చేరి తర్వాతి తరం విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. గురువారం పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ బాలికల పాలిటెక్నిక్ కళాశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులు కలెక్టర్ ఘన స్వాగతం పలికి కళాశాలలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కళాశాలలోని తరగతి గదులు, ల్యాబ్ లు సహా ఇతర సదుపాయాలను తనిఖీ చేసి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని సిబ్బందిని ఆరా తీశారు. బోధన సౌకర్యాలు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల గురించి అధ్యాపకులను అడిగి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం కళాశాల ఆవరణలో నిర్మితమైన హాస్టల్ భవనాన్ని సందర్శించి అందులో విద్యార్థులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు ఉన్నాయా లేవా అని తనిఖీ చేశారు. రెండు మూడు రోజుల్లో హాస్టల్ భవనాన్ని ప్రారంభించి విద్యార్థులకు వసతి కల్పించే విధంగా అన్ని సిద్ధం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హాస్టల్ ఆవరణలో మొక్కను నాటారు.అనంతరం విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు నిత్యం క్రమశిక్షణ పాటిస్తూ ఏదో ఒక కొత్త నైపుణ్యాన్ని పెంపొందించుకొని, ఉన్నత స్థాయికి చేరి తర్వాతి తరం విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు చదువుకోవడానికి అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని, కాబట్టి విద్యార్థులు చక్కగా చదువుకోవాలని సూచించారు. విద్యార్థులకు ఈ దశ ఎంతో కీలకమని ఇప్పుడు బాగా చదువుకుంటేనే భవిష్యత్తులో ఉన్నత స్థాయిల్లో స్థిరపడడానికి అవకాశం ఉంటుందని ఆ దిశగా చదువుకోవాలన్నారు. గతంలో హాస్టల్ విషయంలో ఇబ్బంది ఉండేదని, ఇప్పుడు ఇక్కడే వసతి గృహం కూడా ప్రారంభం కాబోతోందని తెలియజేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడ వచ్చి చదువుకునే విద్యార్థులకు ఈ కళాశాల ఆహ్లాదకర వాతావరణాన్ని అందించే విధంగా కాపాడుకోవాలన్నారు. కలెక్టర్ కళాశాల సందర్శనకు వచ్చిన సందర్భంగా సిబ్బంది కలెక్టర్ ని శాలువాతో సత్కరించి మొమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జయచంద్ర, అసిస్టెంట్ బీసీ సంక్షేమ శాఖ అధికారి ఆంజనేయులు, మునిసిపల్ కమిషనర్, ఎంపీడీవో, ఇతర అధికారులు, విద్యార్థులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వపరంగా ఆదుకుంటాం.

**- చెరువులు, కాలువలు, పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే.**

**- పంట నష్టాన్ని అంచన వేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని అధికారులకు ఆదేశం.**



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** తుఫాన్ కు పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వపరంగా ఆదుకుంటామని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల, కురుమిద్ద, వెంకటాపూర్ గ్రామాలలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, స్థానిక నాయకులు, వివిధ శాఖల అధికారులు, రైతులతో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు. మార్చాల గ్రామంలోని ఎర్రకుంట చెరువు ఇటీవల కురిసిన వర్షాలకు గండిపడడంతో ఎమ్మెల్యే చొరవతో తక్షణమే అధికారులు జేసీబీ సహాయంతో తాత్కాలికంగా గండిని పూడ్చారు. ఎమ్మెల్యే చెరువును పరిశీలించి చెరువు కట్ట కోతకు గురికాకుండా మరమత్తులు చేయాలని అధికారులకు ఆదేశించారు, పంటలను పరిశీలించారు, అదేవిధంగా కురుమిద్ద గ్రామంలోని పంటలను పరిశీలించారు, వెంకటాపూర్ గ్రామంలోని కే ఎల్ ఐ కాలువ నిండి గ్రామంలోకి వరద రావడంతో అధికారులు తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టి వరద ఉధృతుని నివారించారు, ఎమ్మెల్యే గ్రామాన్ని పర్యటించి కె ఎల్ ఐ కాలువ ఎత్తు పెంచాలని నీటిపారుదల శాఖ అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు, అదేవిధంగా పంటలను పరిశీలించారు. పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని వ్యవసాయ అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు, రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పండించిన ప్రతి గింజను ప్రభుత్వము కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు, రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు, ఆయన వెంట తహసిల్దార్ ఇబ్రహీం, ఇరిగేషన్ డి ఈ దేవన్న, వ్యవసాయ అధికారిని మంజుల, నాయకులు ఆనంద్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సంజీవ్ యాదవ్, రమ కాంత్ రెడ్డి, జమ్ముల శ్రీకాంత్, దామోదర్ గౌడ్, తదితరులు ఉన్నారు.



# వృద్ధులు,బాలల సంక్షేమం బాధ్యతతో నిర్వహించాలి

**- సీనియర్ సివిల్ జడ్జి విద్యానాయక్**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** వృద్ధాశ్రమంలో వృద్ధులను బాల సదన్ లో బాలలను బాధ్యతతో సంరక్షించాలని నారాయణపేట సీనియర్ సివిల్ జడ్జి విద్యానాయక్ అన్నారు. గురువారం నారాయ ణపేట పట్టణంలోని బోరం బావి దగ్గర ఉన్న వృద్ధాశ్రమం, బాలసదనం హోమ్ ను ఆమె అకస్మాత్తుగా తనకి చేశారు. ఈ సందర్భంగా అందరు హోమ్ లో ఉన్నారా ఆజరు పట్టికను పరిశీలించారు. సీనియర్ సిటిజన్ల సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని న్యాయమూర్తి అన్నారు. తదుపరి ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకున్నారు. హోమ్ లో ఉన్న సిబ్బందితో మాట్లాడుతూ వృద్ధులకి , చిల్డ్రన్స్ కి ఎలాంటి సమస్యలు ఉన్నా కూడా సంబంధిత అధికారికి వెంబడే తెలియజేయాలని సిబ్బందిని ఆదేశించారు. రోజు ఆహార దిన పట్టికను అడిగి వసతులను, దిన వస్తువులను ఆహార ధాన్యాల నాణ్యత మరియు త్రాగు నీరు, పరిశుభ్రత, రిజిస్టరు లను, సీసీటీవీ ఫోటేగినిలను, మూవ్మెంట్ రిజిస్టట్, ఆఫీస్ ఆర్డర్స్ ప్రకారం అడ్మిషన్ తీసుకుంటున్నారా, ఆఫీసర్ ఆర్డర్ ప్రకారము సంబంధించిన వాళ్ళకు అప్పచెపుతున్నారా లేదా తగిన రిజిస్టర్లు చూశారు. వచ్చిన సరుకులు, రైస్ క్వాంటిటీ రిజిస్టర్ లో వ్రాస్తున్నారా, డైలీ డైరీ, రిజిస్టటర్స్, గవర్నమెంట్ వాళ్ళు ఇచ్చిన మెనూ ప్రకారం పెడుతున్నారా లేదా, ప్రతి రోజు రోజు కూరగాయలు ఫ్రెష్ గా కొనుగోలు చేయమని సిబ్బందికి ఆదేశించారు. ఎప్పటికప్పుడు టాబ్లెట్స్, సిరాఫ్ లు ఎక్సపైరీ డేట్ చూసారు, బెడ్ రూమ్స్, బాత్రూమ్, వాష్రూమ్స్ ఎప్పటికప్పుడు క్లీన్ గా ఉంచాలని సిబ్బందికి ఆదేశించారు. లైట్స్ మరియు ఫాన్స్ వర్కింగ్ లో ఉన్నాయ చూసారు ఏలాంటి వస్తువులు తీసుకున్న తగిన బిల్లులు తీసుకొని రిజిస్టర్ లో ఎంటర్ చేయాలన్నారు, ఎలాంటి ఇబ్బ%శీ%దులు లేకుండా బాత్రూమ్స్, బెడ్ రూమ్స్ క్లీన్గా ఉంచాలన్నారు. సొంత బంధువులు గాని మిగతా ఇంకెవరైనా ఉన్నారా తమ అవసరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల చదువులు ఆరాదీశారు. తదుపరి వృద్ధులకు చిల్డ్రన్స్ కి అరటి పండ్లు, అందజేశారు. సిబ్బందితో మాట్లాడుతూ వర్షాకాలం గనుక అన్ని విధాల 24 హౌర్స్ అందుబాటులో ఉండి వాళ్లకి ఎలాంటి ఇబ్బంది కలగకుండా సొంత ఇంటి వాళ్ళ మాదిరి చూసుకోవాలని సిబ్బందినీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ కే లక్ష్మీపతి గౌడ్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



## రైతులు యాజమాన్య పద్ధతులను చేపట్టి పంటలను కాపాడుకోవాలి

### తుఫానుకు నష్టపోయిన పంటల పరిశీలన- ఎవో అనిల్



**లింగాల, సూర్య న్యూస్:** తుఫాన్ కారణంగా నష్టపోయిన వివిధ పంటలలో రైతులు యాజమాన్య పద్ధతులను చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి అనిల్ రైతులకు సూచించారు. గురువారం మండల పరిధిలోని మగ్దుంపూర్ గ్రామ శివారులో రైతులు సాగు చేస్తున్న వరి, వేరుశనగ మొక్కజొన్న తదితర పంటలను పరిశీలించారు.కృషి విజ్ఞాన కేంద్రం, పాలెం సూచించిన యాజమాన్యం పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటగా అన్ని వ్యవసాయ పంటలలో నిలిచి ఉన్న నీటిని బయటకు పారించి పొలం ఆరబెట్టుకోవాలన్నారు. వరి పంట గింజ గట్టిపడే దశలో ఉందని అధిక వర్షాలకు పంట పడిపోయిందన్నారు. దీనికి దుబ్బులను పైకి ఎత్తి కట్టుకోని పొలం ఆరబెట్టుకోవాలన్నారు. గింజ మచ్చ ఉధృతి పెరుగుతుంది కాబట్టి నేటివో 120 గ్రాములు/ఎకరం లేదా టిల్ట్ 200 మి.లీ తో పిచికారి చేయాలన్నారు. అదేవిధంగా మొక్కజొన్న కోత దశలో ఉంది కాబట్టి కొన్ని రోజులు కోతలు ఆపి పొలం ఆరబెట్టుకోవాలని సూచించారు. వేరుశనగలో మొదలు, కాండం మరియు వేరుకుళ్ళు ఉధృతి పెరుగుతుందన్నారు. సాఫ్ లేదా స్ప్రింట్ 500 గ్రాములతో ఏకరాకు%ఎ%మొక్కల మొదళ్ళను తడుపుకోవాలన్నారు. వర్షాలకు ఆగాక పైపాటుగా ఎరువులు వేసుకోవాలన్నారు.పెసర, మినుము పంటలలో కాండం మరియు వేరుకుళ్ళు ఉధృతి పెరుగుతుంది దీనికి కాపర్ ఒక్సీ క్లోరైడ్ 600 గ్రాములతో ఎకరానికి మొక్క మొదలను తడుపుకోవాలని మరియు సాఫ్ 500 గ్రాములతో పిచికారి చేయాలని సూచించారు. ఆకులపై మచ్చ వచ్చే అవకాశం ఉంది. దీనికి ప్రొపికొనజోల్ 200 యంయల్ తో పిచికారి చేయాలన్నారు.కంది పంట పూత కాత రాలుతుంది దీనికి వర్షాలు తగ్గాక 13-0-45ను ఒక కేజీ ఏకరాకు పిచికారి చేయాలని సూచించారు. శాఖీయ దశ ఎక్కువగా ఉంటే మెపిక్వాట్స్ క్లోరైడ్ 0.8 యంయల్ లీటర్ నీటితో పిచికారి చేస్తే పంట ఎత్తు ఎక్కువగా పెరగకుండా కాయ బాగా పట్టే అవకాశం ఉందన్నారు. కూరగాయ పంటలలో ముఖ్యంగా మిరప మరియు టమాటలో ఎండు, మొదలు తెగులు గమనిస్తే దీనికి కాపర్ ఒక్సీ క్లోరైడ్ 3 గ్రాములు లేదా రెడోమిల్ 2.5 గ్రాములతో మొక్కలు మొద ళ్ళను తడుపుకోవాలి. నీటిని పారించి పొలం ఆరబెట్టుకోవాలని అన్నారు.కాయకుళు నివారణకు నేటివో 0.4 గ్రాములు లేదా టేబ్యుకొనజోల్ 1 మి.లీ లేదా డైఫైన్ కొనజల్ 0.5 మిల్లీలీటర్ తో పిచికారి చేసుకోవాలన్నారు.పండ్లతోటల్లో ముఖ్యంగా మామిడి, సపోటా, సీతాఫల్, బత్తాయి లో నీరు పారించి పొలం ఆరబెట్టుకొని వర్షాలు తగ్గాక దున్నుకోవాలన్నారు. శాస్త్రవేత్తలు సూచించిన పద్ధతులను అవలంబించి వర్షాలనుండి పంటలను కాపాడుకోవాలని కోరారు.

## టై బెల్టులు వితరణ చేసిన ఉపాధ్యాయుడు



**గోపాలపేట సూర్య :** మండల పరిధిలోని ఏదుట్ల గ్రామానికి చెందిన సి నాగరాజు ఆర్ చంద్ర కళ దంపతులు కుమారుడు శ్రీ సాయి ప్రణీత్ పుట్టినరోజు సందర్భంగా పాఠశాల విద్యార్థులకు టై బెల్టులు వితరణ చేశారు గ్రామానికి చెందిన నాగరాజు దంపతులు తన కుమారుడు సాయి ప్రణీత్ ఇంజనీరింగ్ విద్యార్థి పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు దాదాపు 25వేల రూపాయల విలువగల టై బెల్టు వితరణ చేశారు విద్యార్థులు చక్కగా పాఠశాలలకు వెళ్లి విద్యను అభ్యసించారని ఈ సందర్భంగా ఆయన కోరారు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ నాగమ్మ హెచ్ఎం డి వేనా చారి ఉపాధ్యాయులు వి మధుసూదన్ రావు కె నరేంద్ర చారి బి శ్రీనివాసులు ఆర్ కృష్ణ జి రాధా ఐ లక్ష్మి డి దర్శన్ కుమార్ ఆర్ రాజ వర్ధన్ రెడ్డి అబ్దుల్ లతీఫ్ ఎన్ బుచ్చారెడ్డి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన ఎంపీడీవోను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**పెబ్బేరు సూర్య న్యూస్ :** పెబ్బేరు మండల ప్రజా పరిషత్ కార్యాలయ నూతన ఎంపీడీవోగా బిట్టు వెంకటేశ్వర్లు గురువారం పదవి బాధితులు చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు నూతన ఎంపీడీవోను శాలువతో పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేసాగర్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్లు రామన్ గౌడు, నరసింహనాయుడు,కృష్ణయ్య, రణధీర్ రెడ్డి,మాజీ సర్పంచ్ రవికుమార్,సీనియర్ నాయకులు రామ్ రెడ్డి,గుమ్మడం మల్లికార్జున్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చెరువుల్లోకి గత ఏడాది కంటే రెట్టింపు చేప పిల్లలు

- గత ఏడాది డిమాండ్ లో 50 శాతమే సరఫరా
- ఈ ఏడాది డిమాండ్ లో 100 శాతం ఇస్తున్న ప్రభుత్వం
- చెరువుల్లో భారీగా పెరగనున్న మత్స్య సంపద
- దీంతో పాటుగా పెరగనున్న ముదిరాజుల ఆదాయం
- గత ఏడాది అనిరుధ్ రెడ్డి రాసిన లేఖపై సానుకూల చర్యలు తీసుకున్న సీఎం
- నా వినతిపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు
- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వెల్లడి



**జడ్చర్ల రూరల్, సూర్య న్యూస్:** జడ్చర్ల నియోజకవర్గంలోని 389 పెరీనియల్, సీజనల్ చెరువులలో గత ఏడాది కంటే రెట్టింపు సంఖ్యలో చేప పిల్లలను వదలనున్నట్లు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. గత ఏడాది నియోజకవర్గంలోని చెరువుల్లో 23.86 లక్షల చేప పిల్లలను వదలగా, ఈ ఏడాది 49.53 లక్షల చేప పిల్లలను చెరువుల్లోకి వదలనున్నట్లు తెలిపారు. గత ఏడాది డిమాండ్ లో 50 శాతం మాత్రమే చేప పిల్లలను ప్రభుత్వం సరఫరా చేయగా, ఈ విషయాన్ని తాను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఈ ఏడాది 100శాతం చేప పిల్లలను ప్రభుత్వం సరఫరా చేస్తోందని చెప్పారు. తన వినతిపై స్పందించిన సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.

జడ్చర్ల నియోజకవర్గంలో మొత్తం 389 చెరువులు ఉండగా వీటిలో నస్రుల్లాబాద్, మిడ్జిల్ చెరువులు ఎప్పుడూ నీళ్లు ఉండే పెరీనియల్ చెరువులని, మిగిలినవి వర్షా కాలంలో కురిసే నీటితో నిండే సీజనల్ చెరువులని గురువారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో అనిరుధ్ రెడ్డి తెలిపారు. గత ఏడాదిలో కూడా వర్షాలు పుష్కలంగానే కురిసినా అప్పట్లో చెరువులకు సరఫరా చేయాల్సిన చేప పిల్లల్లో 50 శాతం మాత్రమే సరఫరా చేసారని, ఇది అంతకు ముందు ఏడాది చేసిన సరఫరా కంటే తక్కువని చెప్పారు. దీని వల్ల చేపల వేటతో పొట్టపోసుకొనే ముదిరాజులు నష్టపోతారనే విషయాన్ని లేఖ ద్వారా అప్పట్లోనే తాను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వచ్చే ఏడాదిలో 100 శాతం చేప పిల్లల పంపిణీకి చర్యలు తీసుకుంటామని సీఎం హామీ ఇచ్చారని గుర్తు చేసారు. సీఎం ఇచ్చిన హామీ ప్రకారంగానే ఈ ఏడాది 100% చేప పిల్లలను పంపిణీ చేస్తున్నారని చెప్పారు. నస్రుల్లాబాద్, మిడ్జిల్ పెరీనియల్ చెరువులకు గత ఏడాది 90 వేల చేప పిల్లలను మాత్రమే సరఫరా చేయగా ఈ ఏడాది 1.80 లక్షల చేప పిల్లలు సరఫరా చేయనున్నారని తెలిపారు. పెరీనియల్ చెరువులకు బొత్స, రౌట, మ్రిగాల రకాలకు చెందిన చేప పిల్లలను అందిస్తారని చెప్పారు. అలాగే మిగిలిన 387 సీజనల్ చెరువులకు గత ఏడాదిలో 23.86 లక్షల చేప పిల్లలను సరఫరా చేయగా ఈ ఏడాది 47.73 లక్షల చేప పిల్లలను ప్రభుత్వం సరఫరా చేస్తోందన్నారు. సీజనల్ చెరువుల్లో బొత్స, రౌట రకాలతో పాటుగా బంగారు తీగ రకాలను కూడా ప్రభుత్వం అందిస్తుందని అనిరుధ్ రెడ్డి వివరించారు. ప్రస్తుతం ప్రభుత్వం గత ఏడాది కంటే రెట్టింపు సంఖ్యలో చేప పిల్లలను చెరువుల్లో వదలడం ద్వారా ఈ ఏడాది ముదిరాజులకు వచ్చే ఆదాయం కూడా రెట్టింపు అవుతుందని అభిప్రాయపడ్డారు. చేప పిల్లల సమస్యను పరిష్కరించి ముదిరాజులు ఆర్థికంగా బలోపేతం కావడానికి చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా అనిరుధ్ రెడ్డి కృతజతలు తెలిపారు.

## నష్టపోయిన పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు



**వంగూరు సూర్య న్యూస్ :** మండలంలో తుఫాన్ ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన పంటలను గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించినట్లు మండల వ్యవసాయ అధికారిని ప్రియదర్శని తెలిపారు. మండలంలోని కొండారెడ్డిపల్లి పోల్కంపల్లి ఉప్పల పహాడ్ వంగూరు తిప్పారెడ్డిపల్లి డిండి చింతపల్లి గ్రామాలలో దెబ్బతిన్న వరి పత్తి మొక్కజొన్న వేరుశనగ పంటలను ఆయా గ్రామాలకు సంబంధించిన ఏఈఓ లు రైతులతో కలిసి పర్యటించి పంట నష్టా న్ని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. మండలంలోని తొమ్మిది క్లస్టర్ల లోని గ్రామాలలో పర్యటించి పంటల నష్టాన్ని అంచనా వేసి అనంతరం సమీక్షించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు.

## గోమాత పూజతో సకల సౌభాగ్యం

- అఖిలభారత అయ్యప్ప దీక్ష
- డా.జిల్లాఅధ్యక్షులు కాకర్ల భీమయ్య.



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** గోమాతలో సకల దేవతలు కొలువై ఉంటాయని గోమా తను పూజిస్తే సకల సౌభాగ్యం సిద్ధిస్తాయని అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి నారాయణపేట జిల్లా అధ్యక్షులు డాక్టరేట్ కాకర్ల భీమయ్య అన్నారు. గురు వారం నారాయణపేట పట్టణం లోని మూడో వార్డు సింగర్ బేస్ ఆంజనేయ స్వామి దేవాల యం దగ్గర గో పాష్టమి సంద ర్భంగా రైతులతో కలిసి ఆయ న గోమాతకు పూజలు నిర్వ హించారు. అంతకుముందు ఆంజనేయ స్వామి దేవాల యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనం తరం గోమాతకు ప్రత్యేక పూజ లు నిర్వహించి పిండివం టలను నైవేద్యంగా గోమాతకు సమర్పించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ గోపాష్టమి సందర్భంగా గోవు లకు పూజించడంతో శ్రీకృష్ణుని అనుగ్రహం కలుగుతుందని అన్నారు. పూర్వము గోమా తలకు ఆరాధ్య దైవంగా భావిం చే శ్రీకృష్ణునికి గోమాతలను పూజించడం వల్ల గోకులంలో ప్రజలు సుఖ సంతోషాలతో జీవించడం జరిగిందని తెలిపారు.రైతులకు గోమాతకు పూజలు నిర్వహిస్తే అష్టైశ్వర్యా లు కలుగుతాయని అన్నారు. అనంతరంరైతులతో కలిసి దేవాలయం చుట్టూ గోమాత తో ప్రదక్షిణాలు గోమాతకు నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంగ్ ఉపాధ్యక్షు తంగా ఈశ్వర్ సంఘం సభ్యులు జంగిటి శ్రీనివాస్ కాత్రే నరసింహులు తాడేపల్లి రవి వెంకటప్ప రఘు పూలమేని రవి బి రఘు జింగిటి రాము అంజి లతోపాటు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

---

## 2కే రన్ విజయవంతం చేయాలి



**మహబూబ్ నగర్ (వనపర్తి) సూర్య ప్రతినిది:** నేడు సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని వనపర్తి జిల్లాలో జాతీయ సమైక్యత దినోత్సవం 2కే రన్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టర్ తన క్యాంపు కార్యాలయంలో జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా నిర్వహించనున్న 2కే రన్ నిర్వహణపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. శు క్రవారం ఉదయం 7 గంటలకు వనపర్తి పట్టణంలోని బాలుర జూనియర్ కళాశాల మైదానం నుండి రన్ ప్రారంభమై ఆర్డీఓ కార్యాలయ చౌరస్తా నుండి పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ముగుస్తుందన్నారు. ఈ రన్ లో విద్యార్థులు, ఉద్యోగులు, క్రీడాకారులు, ఎన్.సి.సి., ఎన్.ఎస్.ఎస్. క్యాడెట్లు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, ప్రజలు భారీ ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. రన్ లో పాల్గొనే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా మంచి నీరు, పళ్లు, రోడ్లు క్లియరెన్స్, అంబులెన్స్, డి. జె సౌండ్ తదితర ఏర్పాట్లు పకడ్బందీగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అడిషనల్ ఎస్పీ వీరా రెడ్డి, డి. ఈ. ఒ అబ్దుల్ ఘని, యువజన సర్వీసులు, క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, పోలీస్ ఆర్.ఐ., ఎస్.ఐ లు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
31 అక్టోబరు 2025

## పెళ్లికూతురికి పూస్తే మెట్టల అందజేత

### తల్లిదండ్రులు లేని అమ్మాయికి అండగా నిలిచిన కోన రాజశేఖర్



**దేవరకద్ర సూర్య న్యూస్ :** దేవరకద్ర మండలంలోని అంబేద్కర్ నగర్‌కు చెందిన కీర్తిశేషులు ఎద్దుల లక్ష్మమ్మ, ఎద్దుల పెంటయ్య దంపతుల కుమార్తె రాధ వివాహం. సందర్భంగా తల్లిదండ్రులు లేని పెళ్లికూతురికి పూస్తే మెట్టలు అవసరమని కుటుంబ సభ్యులు.ఎద్దుల కృష్ణయ్య, రుక్మమ్మ .బాబాయ్, పిన్ని. ఉందేకోడు రాజమణి, పెద్ద కురుమన్న, అక్క బావలు కలిసి జీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ జి. కోన రాజశేఖర్ సంప్రదించగా, ఆయన వెంటనే స్పందించి పూస్తే మెట్టలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ చెన్నప్ప, తుట్ల వెంకట్, నర్సింలు, జి. ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు. జి.ఎం.ఆర్ గారి ఆదేశాల మేరకు సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ సాయం అందజేయడం పట్ల స్థానికులు రాజశేఖర్ గారిని అభినందించారు.

## మైనర్ బాలికపై సొంత బావ అత్యాచారం

**నవాబుపేట్ సూర్య న్యూస్:** అభం,శుభం తెలియని బాలికపై సొంత బావ అత్యాచారానికి పాల్పడ్డాడు.ఎస్ఐ విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని ఓగ్రామానికి చెందిన ఓ మైనర్ బాలికపై సొంత బావ అత్యాచారానికి పాల్పడ్డాడు.విషయం తెలుసుకున్న బాలిక కుటుంబ సభ్యులు బాలిక భావను పట్టుకొని దేహశుద్ధి చేస్తూ,గట్టిగా నిలదీయగా,సదరు వ్యక్తి తనపై దాడి చేస్తున్నారని100కు డయల్ చేయడం జరిగింది.దీంతో పోలీసుల రంగ ప్రవేశంతో అసలు విషయం బయటకు రావడం జరిగింది.పోలీసులు విచారించగా మైనర్ బాలికపై,సదరు వ్యక్తి పలుమార్లు అత్యాచారం చేసినట్లు,ప్రస్తుతం బాలిక 7నెలల గర్భంతో ఉందని తేలింది.దీంతో ఆ వ్యక్తిపై పోక్స్ చట్టం కింద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

## నవంబర్ 4 న కరాటే పోటీలకు ఎంపికలు

**మహబూబ్ నగర్ క్రీడలు సూర్య న్యూస్ :** ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎస్ జి ఎఫ్ అండర్ 14 మరియు అండర్ 17 కరాటే సెలక్షన్స్ బాల ,బాలికలకు నవంబర్ 4 న డిఎస్ఏ స్టేడియం గ్రౌండ్స్ మహబూబ్ నగర్లో ఎంపికలు నిర్వహిస్తామని ర్స్ జి ఎఫ్ కార్యదర్శి డా శారదా భాయి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.కనుక 2012 జనవరి 1 లో పు జన్మించిన వారు అండర్14 విభాగంలో ,2009 జనవరి 1 తర్వాత జన్మించిన వాళ్లు అండర్ 17 విభాగంలో ఉండే విధంగా చూసుకుని ఉదయం 9 గంటలకు స్టేడియం గ్రౌండ్ లో రిపోర్ట్ చేయాలన్నారు. నవంబర్ 3 న రగ్బీ క్రీడా పోటీలకు ఎంపిక : ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎస్ జి ఎఫ్ అండర్ 17 రబ్బీ సెలక్షన్స్ గర్ల్స్ ,అండ్ బాయ్స్ నవంబర్ 3 న డిఎస్ఏ స్టేడియం గ్రౌండ్స్ మహబూబ్నగర్లో జరుగును .బాలబాలికలు స్కూల్ ఒరిజినల్ బోనఫైడ్ ,ఆధార్ కార్డు జిరాక్స్ తో ఉదయం తొమ్మిది గంటలకు స్టేడియం గ్రౌండ్ లో రిపోర్ట్ చేయాలి అన్నారు.

## హ్యామర్ త్రో విభాగంలో జిల్లా స్థాయికి ఎంపికైన జూనియర్ కళాశాల విద్యార్థి గాయత్రి.

**- విద్యార్థులు చదువుతోపాటు క్రీడలకు ప్రోత్సాహం ఇవ్వాలి ప్రిన్సిపాల్ భగవేని నరసింహులు.**

**- అభినందించిన పిడి బాలసుబ్రహ్మణ్యం, ఎంఈఓ శ్రీనివాసులు.**



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని గాయత్రి, అథ్లెటిక్స్ విభాగంలోని హ్యామర్ త్రో ఈవెంట్‌లో మండల, డివిజనల్ స్థాయిలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా కళాశాలలో ప్రిన్సిపాల్ భగవేని నరసింహులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అధ్యాపకులు, అథ్లెటిక్స్ కోచ్ బాలసుబ్రమణ్యం, ఇతర ఉపాధ్యాయులు కలిసి గాయత్రిని ఘనంగా సన్మానించారు.కోచ్ బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ గాయత్రి క్రమశిక్షణ, పట్టుదలతో సాధన చేస్తూ అద్భుత ప్రతిభ కనబరుస్తోంది. ప్రభుత్వం క్రీడలకు ప్రోత్సాహం ఇస్తున్న ఈ తరుణంలో క్రీడా కోటా ద్వారా విద్యార్థులు ఉద్యోగావకాశాలు పొందవచ్చు అని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ భగవేని నరసింహులు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యలో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలకు సమాన ప్రాధాన్యం ఇస్తున్నాము. ప్రతి శనివారం వీక్ ఎండ్ గేమ్స్, వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలు నిర్వహిస్తూ విద్యార్థుల్లో ప్రతిభా వికాసం కల్పిస్తున్నాము. ఈ అవకాశాలను వినియోగించుకుని విద్యార్థులు జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో రాణించి జాతీయస్థాయిలో ప్రఖ్యాతి గడించాలని అన్నారు. గాయత్రి నవంబర్ 4వ తేదీన జరగబోయే జిల్లా సెలక్షన్ మీట్‌లో పాల్గొననుంది. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు మండల అధ్యక్షుడు శివ సార్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్కాలర్షిప్ చెల్లించే వరకు ఉద్యమిస్తాం

**- మెడికల్, నర్సింగ్ డిగ్రీ,పీజీ ,ఇంజనీరింగ్, బీఈడి, యూనివర్సిటీల రాష్ట్ర బంద్ విజయవంతం**

**- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భరత్**




**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** గురువారం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భరత్ మాట్లాడుతూ ,ఎస్ఎఫ్ఐ రాష్ట్ర బంద్ లో భాగంగా మహబూబ్నగర్ పట్టణంలో మెడికల్ కళాశాలలు ,బీఈడీ కళాశాలలు,డిగ్రీ కళాశాలలు ,పీజీ కళాశాలలు యూనివర్సిటీ ,ఇంజనీరింగ్ ,ఐటిఐ కళాశాలు సంపూర్ణ బంద్ జరిగాయని అన్నారు .పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని విద్యార్థిని విద్యార్థులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని, యాజమాన్యాలకు రావాల్సిన బకాయిలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయవలసిందిగా బంద్ సందర్భంగా తెలియచేశారు. గత ఆరు సంవత్సరాలుగా బకాయిలు పెండింగ్లో ఉన్నావని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విడుదల చేస్తారని హామీ ఇచ్చి ప్రస్తుతం హామీని తుంగలో తొక్కే ప్రయత్నం చేస్తుందని అన్నారు. డిగ్రీ అండ్ పీజీ, ఇంజనీరింగ్, ప్రొఫెషనల్, ప్రభుత్వ యూనివర్సిటీల కళాశాలలు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థిని,విద్యార్థులు చదువులకు దూరం అయ్యే పరిస్థితి ఏర్పడుతుందని దీని ద్వారా చదువులకు విద్యార్థులు దూరమయ్యే స్థితి వస్తుంది, కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం వాగ్దానాల ప్రభుత్వంగా మాత్రమే మిగిలిపోతుందని హామీలను నెరవేర్చడంలో ఎక్కడ కూడా కనబడడం లేదని అన్నారు.విద్యార్థులు , యువత కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓట్లకు మాత్రమే అవసరం వస్తారా అని ప్రశ్నించారు. ఒకవైపు రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఫీజు రీయింబర్స్మెంట్ రాక చదువులు సందిగ్ధంలో ఉంటే మరోవైపు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలవడమే లక్ష్యంగా వందలాది కోట్లు ఇస్తాను సారంగా ఖర్చు పెట్టుకుంటున్నారు కానీ విద్యార్థుల కష్టాలు ప్రభుత్వానికి కనిపించడం లేదా అని వారు రాష్ట్ర ప్రభుత్వం పైన మండిపడ్డారు. ఈ బంద్ ద్వారా అయిన రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి విద్యార్థుల మరియు కళాశాల యజమాన్యుల బాధల్ని కష్టాల్ని చూసి వారికి రావలసిన రియంబర్స్మెంట్ విడుదల చేయాలని వారు కోరారు. రాష్ట్రవ్యాప్తంగా సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని లక్షలాది విద్యార్థులుగా ముట్టడిస్తాం అని వారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు శ్రీనాథ్ నాయకులు నందు ,ఈశ్వర్ ,సాయి ,సుశాంత్ ,హుస్సేన్ ,ఎండి హమీద్ ,హేమలత ,శివ పాల్గొన్నారు.

## సాతాపూర్ జడ్‌పీహెచ్ఎస్‌లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు శివ రాజేశ్వరరావు.

**- విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి.**

**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్: :** మండల పరిధిలోని సాతాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం గ్రామ కాంగ్రెస్ నాయకుడు శివ రాజేశ్వరరావు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భోజన రుచి, నాణ్యత సంతృప్తికరంగా ఉందని తెలిపారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని, ఇందుకు ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా పూర్తి సహకారం అందించాలని కోరారు. విద్యార్థుల అభ్యాసంలో తల్లిదండ్రుల భాగస్వామ్యం అత్యంత అవసరమని, వారూ తరచుగా పాఠశాల కార్యకలాపాలను పరిశీలించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్పి రాము మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





## ఎస్ఎఫ్ఐ పిలుపుతో పెద్దకొత్తపల్లిలో విద్యార్థుల ఆందోళన. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పద్మావతి జూనియర్ కాలేజ్ బంద్

**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి సమస్యల పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ పిలుపునిచ్చిన కాలేజీల బంద్‌కు పెద్దకొత్తపల్లి మండలంలో విస్తృత స్పందన లభించింది. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు గత మూడు సంవత్సరాలుగా విడుదల కాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో గురువారం భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో పెద్దకొత్తపల్లి మండలంలోని పద్మావతి జూనియర్ కాలేజ్‌ను బంద్ చేశారు. విద్యార్థులు స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలి విద్యార్థుల భవిష్యత్‌తో ఆడుకోవద్దు అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు పి.శివశంకర్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల హక్కుల కోసం ప్రభుత్వం తక్షణమే స్పందించి, రూ.1200 కోట్ల పెండింగ్ స్కాలర్‌షిప్ మరియు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను పట్టించుకోకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ బంద్ కార్యక్రమంలో స్థానిక విద్యార్థి నాయకులు, డివైఎఫ్ఐ కార్యకర్తలు, యువజన సంఘాలు ఇతరులు పాల్గొన్నారు.



## తుఫాను వలన పంటలు దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలి

**- తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసులు డిమాండ్**

**కోడేరు, సూర్య న్యూస్:** తుఫాను వలన పంటలు దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కోడేరు మండల కేంద్రంలోని చొప్పరి రామకృష్ణ వరి పొలాన్ని రైతు సంఘం ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎం శ్రీనివాసులు మాట్లాడుతూ తుఫాను వలన నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా అత్యధిక వర్షాలు రావడంతో వాగులు వంకలు, చెరువులు పొంగడంతో రైతాంగానికి చేతికి వచ్చినటువంటి వరి పంటలు పూర్తిగా నీట మునిగి పోయాయని గాలికి వర్షానికి భూమిపై పడిపోయాయని అదేవిధంగా మినుములు వేసినటువంటి రైతులు ఇప్పటికీ మూడుసార్లు విత్తనాలు వేసిన వర్షాల వలన పూర్తిగా నష్టపోయారని మొక్కజొన్న రైతులు కూడా పూర్తిగా నష్టపోయారని జిల్లావ్యాప్తంగా మొక్కజొన్న, వరి, మినుములు, వేరుశనగ వేసినటువంటి రైతులు పూర్తిగా నష్టపోయారని వెంటనే జిల్లా వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు నష్టపోయిన పంటలను పరిశీలించి నష్టపోయిన ప్రతి రైతుకు వరికి ఎకరాకు 20వేల రూపాయలు ఇవ్వాలని మినుములు, వేరుశనగ, మొక్కజొన్నకు ఎకరాకు 40,000 రూపాయలు నష్టపరిహారంగా ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు స్వామి జట్టి వెంకటస్వామి, నల్లవెల్లి కురుమయ్య, ఎర్రోళ్ల వెంకటస్వామి, దర్గయ్య, కావలి శివుడు తదితరులు పాల్గొన్నారు.



# భూత్పూర్ మండల సగర సంఘం అధ్యక్షునిగా సత్యనారాయణ



**భూత్పూర్, సూర్య న్యూస్ :** మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండల సగర సంఘం అధ్యక్షునిగా బంగారు సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా సగర సంఘం అధ్యక్షులు ప్రనిల్ చందర్ సగర ఆధ్వర్యంలో భూత్పూర్ మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులుగా ఆలేటి రామచంద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా జాజుల తరుణ్, కోశాధికారిగా బంగారు రాధాకృష్ణ, మండల సలహాదారుడు బోయిన్ పల్లి మల్లేష్ ఎన్నికయ్యారు. అదేవిధంగా యువజన సంఘం కమిటీ అధ్యక్షులుగా దామని మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా ఆలేటి రమేష్, కోశాధికారి ఉప్పరి శేఖర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ప్రణీల్ చందర్ సగర, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుడ్డన్న సాగర్, యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రమోహన్ సగర, జిల్లా మాజీ అధ్యక్షులు ప్రేమ్ సాగర్ గోవర్ధన్ సగర, మోహన్ సాగర్, ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకోబడిన కమిటీని శాలువా పూలదండలతో సన్మానించడం జరిగింది. ప్రనిల్ చందర్ సగర మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకోబడ్డ మండల కమిటీ సభ్యులు భూత్పూర్ మండలంలోని, ప్రతి ఒక్క గ్రామంలో గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి గ్రామాలలో ఉన్న సగరులను సంఘటితం చేయాలని అన్నారు. రాష్ట్రంలో ఏ కుల సంఘం నిర్వహించిన విధంగా కుల గణనను విజయవంతం చేసి సగరులకు రెండు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ ప్రతి ఒక్కరికి చేరే విధంగా కృషి చేయాలని అన్నారు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల భూత్పూర్ మండలంలో సగరులు సర్పంచులుగా, ఎంపీటీసీలుగా, పోటీ చేసే వారి విజయానికి మండల సగర సంఘం కృషి చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబ్నగర్ రూరల్ మండల అధ్యక్షులు సవారి సత్యం సగర, కోశాధికారి చక్కెర శేఖర్ సగర, యువజన సంఘం, కోశాధికారి బాలకృష్ణ సగర, నెహ్రూ నగర్ సగర యువజన సంఘం అధ్యక్షులు బుదురు శేఖర్ సగర, భాస్కర్ సాగర్, రాము సాగర్, అనేలి తిరుపతయ్య సాగర, ధమని మల్లేష్ సాగర్, రాజు, చుక్కల భగవంతు సాగర్, బోయిన్పల్లి ఆంజనేయులు సాగర్, బంగారి కేశవులు సాగర్, రాజు సాగర్, మహేష్ సాగర్, బుచ్చన్న సాగర్, గోపాన్పల్లి చంద్రశేఖర్, చెన్నకేశవులు, మరియు భూత్పూర్ మండలంలో వివిధ గ్రామాల సగరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వర్షానికి కూలిన ఇల్లు



**గండీడ్ మేజర్ న్యూస్:** శిథిలావస్థలకు చేరిన ఇల్లు బుధవారం కురిసిన భారీ వర్షానికి కూలిపోయింది. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో తప్పిన ప్రమాదం. వివరాలలోకి వెళ్తే వెన్నచేడ్ గ్రామానికి పిట్ల రామకృష్ణకు చెందిన ఇల్లు బుధవారం కురిసిన భారీ వర్షానికి కూలిపోవడం జరిగింది. ఇంట్లో రామకృష్ణ తల్లి బీమమ్మ ఒక్కరే నివాసం ఉండేవారు. రెండు రోజుల క్రితం భీమమ్మ కూతురు దగ్గరికి వేరే ఊరికి వెళ్లడంతో ఇల్లు కూలిపోయే సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు, ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని పిట్ల రామకృష్ణ విజ్ఞప్తి చేశారు.

# సకాలంలో సిలబస్ పోర్టు చేయాలి పీయూ వీసీ



**మహబూబ్ నగర్ పియూ సూర్య న్యూస్ :** గురువారం పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జి. ఎన్. శ్రీనివాస్ ఇంజనీరింగ్, న్యాయ, వాణిజ్య విభాగల తరగతులను ఆకస్మికం గా తనిఖీ చేశారు. తరగతులకు అందరూ హాజరు అయ్యేవిధంగా చూస్తూ సకాలంలో సిలబస్ పూర్తి చేయాలనీ అధ్యాపకులకు సూచించారు. తరగతులలో విద్యార్థిని ,విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరు ఉన్నందుకు సంతోషం వ్యక్తం చేస్తు అధ్యాపకులను అభినంధించారు. విద్యార్థులు సక్రమంగా తరగతులకు హాజరు అయి నేర్చుకొని మంచి నైపుణ్యాలు కాలిగిన వారు ఉద్యోగాలు సంపాదించాలని అప్పుడే మీ తల్లీదంద్రుల కల నరవేరుతుంది అన్నారు.

# సాతాపూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ.

**- కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొంతింటి నిర్మాణ కలలను నిజం చేస్తుంది.**
**- కాంగ్రెస్ నాయకులు శివ రాజేశ్వరరావు.**
**- మంత్రి జూపల్లి కృష్ణారావు కృతజ్ఞతలు తెలిపిన శివారావు.**



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్ :** పేదల సొంతింటి కలలను సాకారం చేయాలనే సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం గ్రామాల్లో ఊపందుకుంటోంది. అర్హులైన పేద కుటుంబాలకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించే ఈ పథకంలో భాగంగా, సాతాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం కాంగ్రెస్ యువ నాయకుడు శివరాజేశ్వరరావు ఆధ్వర్యంలో జరగగా గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గ్రామం మొత్తం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, సర్పంచ్ కుందేళ్ల పద్మ పరశురాముడు (నాగేష్), మాజీ సర్పంచ్ కోల సత్యనారాయణ, మాజీ ఎంపిటిసి నారాయణరావు పాల్గొన్నారు. కాంగ్రెస్ యూత్ లీడర్ బోయ కురుమయ్య, సాకలి రమణ, వెంకటేశ్వరరావు, కుస్మాకర్ రావు, బెల్లే రాముడు, నెంబర్ వెంకటయ్య, శవకుల రాజు, దవడరాజు, కొమ్ము ధనుస్సు, బోయరాజు, వేటూరి శివ, కుమ్మరి ఆంజనేయులు, కుందేళ్ల అర్జున్, మంగలి నరసింహ, మద్దిలేటి, జేసీబీ శివ తదితరులు పాల్గొని భూమి పూజ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా శివరాజేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు పేదల గృహ కలలను నిజం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రతి అర్హ కుటుంబం త్వరలోనే తన సొంత ఇంట్లో తలదాచుకుంటుంది అన్నారు. గ్రామ ప్రజలు ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని ప్రశంసిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల మనసు గెలుచుకుంటోంది అని హర్షం వ్యక్తం చేశారు.

# ప్రాణం తీసిన"రాంగ్ రూట్"

**నవాబుపేట్ సూర్య న్యూస్:** ద్విచక్ర వాహనంతో రాంగ్ రూట్లో వచ్చి ఢీకొట్టడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన కాకర్లపహాఢ్ లో చోటుచేసుకుంది. ఎస్సై విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కాకర్ల పహాడ్ గ్రామానికి చెందిన ముర్గని రామచంద్రయ్య(50) అనే వ్యక్తి ఈనెల 25వ,తేదీన మధ్యాహ్నం జిల్లా కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారిలో తన పొలానికి వెళుతుండగా,ఆజాగ్రత్తగా రాంగ్ రూట్లో ద్విచక్ర వాహనం( బజాజ్ సిటీ100 టీఎస్06ఈయు9371)తో ఢీకొట్టడంతో రామచంద్రయ్య ముఖానికి కాళ్ళ చేతులకు బలమైన గాయాలు అయ్యాయి. రామచంద్రయ్యను జిల్లా ఎస్వీఎస్ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. ఈనెల 27వ తేదీన రామచంద్రయ్యను కాకర్ల పహాడ్ ఇంటికి తీసుకురావడం జరిగింది.కాగా గురువారం రామచంద్రయ్యకు గాయాల బాధ తీవ్రం కావడంతో జిల్లా ఆసుపత్రికి తరలించడం జరిగింది. జిల్లా ఆస్పత్రి డాక్టర్లు రామచంద్రయ్యను పరీక్షించి చనిపోయినట్లు నిర్ధారించారు. దీంతో రామచంద్రయ్య భార్య మాసమ్మ తన భర్త మృతికి కారణమైన వ్యక్తి పైన చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ వీరశైవ లింగాయత్ రాష్ట్ర కన్వీనర్ గా వెన్న ఈశ్వరప్ప



**గండీడ్ మేజర్ న్యూస్:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించడం కోసం ఏర్పడిన బీసీ జేఏసీ కమిటీకి అనుబంధంగా తెలంగాణ రాష్ట్ర బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ వీరశైవ లింగయత్ రాష్ట్ర కన్వీనర్ గా డాక్టర్. వెన్న ఈశ్వరప్పను నియమించారు. గురువారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ చైర్మన్ ఆర్. కృష్ణయ్య చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్. వెన్న ఈశ్వరప్ప మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టే బీసీలకు 42% రిజర్వేషన్ పోరాటం కొనసాగిస్తూ,చట్టసభల్లో బీసీ బిల్లు పెట్టే వరకు బీసీల నినాదాన్ని బలంగా ముందుకు తీసుకువెళ్తు ఉద్యమాన్ని కొనసాగిస్తామని అన్నారు. బీసీలకు రిజర్వేషన్ సాధన కోసం అందరూ ఐక్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# పాలమూరు విశ్వవిద్యాలయం లో 42 శాతం బి. సి లకు అమలు చేయడానికి సంబంధించిన మేధోమతన సమావేశం గురువారం నిర్వహించారు.



**సూర్య న్యూస్ :** ఎస్సీ ,ఎస్టీ సెల్ డైరెక్టర్ డాక్టర్ నాగన్ కుమారస్వామి మాట్లాడుతూ ,జనాభాలోబీసీ ల రెసర్వేషన్ లోతమ వాటా అంత రావాలి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ 42శాతం అమలు చేయడానికి సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం విధి విధానాలు జరుగుతున్నటువంటి తీరు ప్రశంసనీయమైనటువంటిది. తెలంగాణలో బీసీ రిజర్వేషన్ పై మేధావులు బుద్ధి జీవులు పాలమూరు విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్నటువంటి ఆచార్యులు సహాయ ఆచార్యులు బిసి సమాజం అందరూ ఏకమై బీసీలకు దక్కాల్సినటువంటి జనాభా దామాషా ప్రకారం జనాభాలో మనం ఎంత రిజర్వేషన్లు మన వాటి ఎంత అనేటువంటిది చర్చించడం ముఖ్యం. తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ అమలు విధి విధానాల గురించి రిటైర్డ్ ఐఎఎస్ అధికారి చిరంజీవులు ,రిటైర్డ్ చీఫ్ జస్టిస్ ఈశ్వరయ్య ,రిటైర్డ్ డిజిపి పూర్ణచంద్రరావు,విశారదన్ మహారాజు ,బీసీల న్యాయమైనటువంటి రిజర్వేషన్ సాధన కోసం ఉధృతమైనటువంటి ఉద్యమాన్ని నడిపిస్తున్నటువంటి గొప్ప పెద్దలందరినీ పాలమూరు విశ్వవిద్యాలయానికి ఆహ్వానించి పాలమూరు సమాజం విద్యార్థి లోకానికి మనం మన న్యాయమైనటువంటి బీసీ రిజర్వేషన్ ఏ విధంగా సాధించుకోవాలో విద్యార్థి లోకాన్ని జాగృతం చేసేందుకు వీరందరిని ఆహ్వానించిప్రొఫెసర్లు వివిధ పుర ప్రముఖులు అన్ని బీసీ సంఘాల నాయకులు అందరిని విశ్వవిద్యాలయానికి రప్పించి ఒక పెద్ద మీటింగ్ త్వరలో ఒక సెమినార్ కార్యక్రమాన్ని నిర్వహించి బిసి ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోయేందుకు మనమంతా కృషి చేయాలని అన్నారు. బిసి రిజర్వేషన్ అమలు కోసం బీసీ రిజర్వేషన్ సాధన కోసం బీసీ ప్రొఫెసర్లు అందరం కలిసి మేధోమతన సదస్సును చక్కగా నిర్వహించడం జరిగింది. స్వతంత్రం వచ్చినప్పటి నుంచి బీసీ లెంత వెనకబాటుతనానికి గురి కావడం జరిగింది సామాజికంగా రాజకీయంగా విద్య ఉద్యోగపరంగా అనేక రకాలుగా వీళ్ళు అన్యాయం కి గురి కావడం జరిగింది బాబాసాహెబ్ అంబేద్కర్ రచించినటువంటి రాజ్యాంగంలో పొందుపరిచినటువంటి షెడ్యూల్స్ అనేకము సమాజంలో ఉన్నటువంటి వాళ్లకు సమాన హక్కులు కల్పించే విధంగా రాయబడి ఉన్న వాటిని అమలు చేయకపోవడం దురదృష్టకరమని మేధావులు బుద్ధిజేయులు పేర్కొనడం జరిగింది రాజ్యాంగం లోని నైన్త్ షెడ్యూల్లో బిసి రిజర్వేషన్ సంబంధించి 42 శాతాన్ని పెంచి నైన్త్ షెడ్యూల్లో చేర్చి దానికి చట్టబద్ధత కల్పించాలని అందరూ ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం ఎదిగితే కామారెడ్డి డిక్లరేషన్ లో పేర్కొన్నటువంటి విధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని మాట ఇచ్చి ఎన్నికలలో గెలవడం జరిగింది ఆ తదుపరి కార్యాచరణ అమలు విషయంలో కొంత ముందుకు వెళ్లిన విషయము చాలా హర్షనీయం. ఈ బీసీ రిజర్వేషన్ అమలు విషయంలో ఎస్సీ ఎస్టీ మైనార్టీ సోదరులు బహుజన వాదులంతా ఏకమై రిజర్వేషన్ అమలు చేయించుకోవడంతో పాటు బహుజన అధికార కామాకామా బహుజన రాజ్యాధికారం బహుజన రాజ్యాధికారం దిశగా బహుజన సోదరులంతా ఏకం కావాలని పేర్కొనడం జరిగింది. రసాయన శాస్త్ర విభాగపు సహాయ ఆచార్యులు డాక్టర్ నూర్జహాన్ మాట్లాడుతూ ,తమిళనాడు తరహాలో బీసీ సమాజమంతా ఉద్యమాల ద్వారానే బీసీల రిజర్వేషన్ తెలంగాణలో సాధించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమానికి పాలమూరు విశ్వవిద్యాలయం న్యాయ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వంగర భూమయ్య అధ్యక్షత వహించారు. మైక్రో బయాలజీ విభాగపు అధిపతి డాక్టర్ శాంతి ప్రియ ,పాలమూరు విశ్వవిద్యాలయం ఎమ్మెస్ డబ్ల్యూ విభాగ పూర్వ అధిపతి మరియు పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ డాక్టర్ గాలేన్న ,తెలుగు శాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బత్తుల రవీందర్ గౌడ్ ,డాక్టర్ ఎం శ్రీనివాసులు ,డాక్టర్ రాఘవేందర్ గౌడ్ ,డాక్టర్ నాగరాజు ,డాక్టర్ బషీర్ అహ్మద్ ,ఎడ్యుకేషన్ కాలేజ్, డాక్టర్ మహమ్మద్ గౌస్ ,డాక్టర్ విజయ భాస్కర్ ,డాక్టర్ ఎస్ రవికుమార్ ,డాక్టర్ జ్ఞానేశ్వర్ ,డాక్టర్ కల్పన ,డాక్టర్ విజయలక్ష్మి ఈ కార్యక్రమానికి బీసీ మేధావులు బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ బహుజన ప్రొఫెసర్ లు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు



**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లిమండల పరిధిలోని రాంరెడ్డి పల్లి లో బైక్ పై వస్తున్న వ్యక్తి గ్రామాన్ని సూచించే బోర్డును ఢీకొని తీవ్ర గాయాలకు గురయ్యాడు, గమనించిన స్థానికులు బాధితుడిని 108 వాహనం ద్వారా నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, నాగర్ కర్నూల్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన నాగయ్య బైక్పై తెలకపల్లి వస్తుండగా ప్రమాదానికి గురయ్యాడు, సంఘటనపై ఎలాంటి ఫిర్యాదు రాలేదని పోలీసులు పేర్కొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
31 అక్టోబరు 2025

## మైనర్ బాలికపై సొంత బావ అత్యాచారం

**నవాబుపేట్ సూర్య న్యూస్:** అభం,శుభం తెలియని బాలికపై సొంత బావ అత్యాచారానికి పాల్పడ్డాడు.ఎస్ఐ విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని ఓగ్రామానికి చెందిన ఓ మైనర్ బాలికపై సొంత బావ అత్యాచారానికి పాల్పడ్డాడు.విషయం తెలుసుకున్న బాలిక కుటుంబ సభ్యులు బాలిక భావను పట్టుకొని దేహశుద్ధి చేస్తూ,గట్టిగా నిలదీయగా,సదరు వ్యక్తి తనపై దాడి చేస్తున్నారని100కు డయల్ చేయడం జరిగింది.దీంతో పోలీసుల రంగ ప్రవేశంతో అసలు విషయం బయటకు రావడం జరిగింది.పోలీసులు విచారించగా మైనర్ బాలికపై,సదరు వ్యక్తి పలుమార్లు అత్యాచారం చేసినట్లు,ప్రస్తుతం బాలిక 7నెలల గర్భంతో ఉందని తేలింది.దీంతో ఆ వ్యక్తిపై పోక్స్ చట్టం కింద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

## బాలికల భద్రతపై అవగాహన సదస్సు



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** బాలికల హక్కులు, భద్రతపై అవగాహన కల్పించేందుకు ఎంపీడీవో విజయలక్ష్మి ఆధ్వర్యంలో గురువారం ఊట్కూర్ ఎంపీడీవో కార్యాలయంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో విజయలక్ష్మి, తహసిల్దార్ చింత రవి, ఎస్సై రమేష్, ఎంఈఓ మాధవి తదితర అధికారులు మాట్లాడుతూ బాలికలపై అఘాయిత్యాలను అరికట్టేందుకు సమాజం మొత్తం బాధ్యత వహించాలి, బాల్యవివాహాలు, వేధింపులు వంటి ఘటనలు గ్రామస్థాయిలోనే నివారించాలి, పిల్లలు గుడ్ టచ్%-%బ్యాడ్ టచ్ తేడా తెలుసుకోవాలి, పాఠశాలల్లో భద్రతా వాతావరణం కల్పించాలి అని సూచించారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు, మహిళా సమాఖ్య ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. బాలికల భద్రత కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.

## అటెండెన్స్ సర్టిఫికెట్ అందజేయాలని వినతి



**పాలమూరు సూర్య న్యూస్:** 2024 ఏడాది నవంబర్ లో ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఆర్థిక కుల గణన సర్వేలో పాల్గొన్న ఎన్యూమరేటర్లు సూపర్వైజర్ లకు డ్యూటీ/ అటెండెన్స్ సర్టిఫికెట్ అందజేయాలని టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో గురువారం మహబూబ్నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. మహబూబ్ నగర్ మండల పరిధిలోని వారందరికీ డ్యూటీ సర్టిఫికెట్స్ అందజేయాలని విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో టీఎస్ యుటిఎఫ్ మహబూబ్ నగర్ అధ్యక్ష కార్యదర్శులు హేమంత్ కుమార్ కె చంద్రయ్య ఉన్నారు.

## 3 లక్ష రూపాయల ఎల్ఓసి లెటర్ ను అందజేసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి



**ధరూర్ సూర్య న్యూస్ :** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గట్టు మండల పరిధిలోని చాగదోన గ్రామానికి చెందిన యస్.సుధా తండ్రి జీవన్న మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 3లక్ష రూపాయలు ఎల్ఓసి లెటర్ ను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగినది. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జె విజయ్ కుమార్,మాజీ సర్పంచ్ శంకరన్న నాయకులు రమేష్ నాయుడు, మైలగడ్డ చంద్రశేఖర్, నవీన్ రెడ్డి రామకృష్ణ నాయుడు, నాయకులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## “2కేఎం” రన్‌ను విజయవంతం చేయండి-ఎస్ఐ



**నవాబుపేట్ సూర్య న్యూస్:** భారతదేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతిని పురస్కరించుకొని నేడు మండల కేంద్రంలో నిర్వహిస్తున్న”ఐక్యత కోసం 2కేఎం పరుగు”ను విజయవంతం చేయాలని ఎస్సై విక్రమ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ... మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఐక్యత కోసం పరుగును నిర్వహిస్తున్నామని,ఈ కార్యక్రమానికి ఉదయం 8గంటలకల్లా మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ వద్దకు ఆసక్తిగల యువతీ,యువకులు వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## శ్రీ కురుమూర్తి స్వామి ఆలయం ను ఎమ్మెల్యే అభివృద్ధి చేస్తుంటే

**- జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కవిత. - రాజకీయ విమర్శలు తగదులి**

**- దేవస్థాన చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి**



**చిన్న చింతకుంట , సూర్య న్యూస్ :** దేవరకద్ర నియోజక వర్గం ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం ను అభివృద్ధి చేస్తుంటే తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రజాధనం దుర్వినియోగం చేశారని రాజకీయ విమర్శలు చేయడం తగదని శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి విమర్శించారు. గురువారం దేవస్థాన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కవిత జిల్లా పర్యటనలో భాగంగా మాట్లాడుతూ గత ప్రభుత్వంలో శ్రీ కురుమూర్తి దేవస్థానానికి అభివృద్ధి గాను నిధులు మంజూరు చేసి పనులు చేశామని ప్రస్తుతం ఎమ్మెల్యే దేవస్థాన అభివృద్ధికి పేరిట ప్రభుత్వాన్ని గండి కొట్టేలా అధిక నిధులు కేటాయించడం పై విమర్శలు చేయడం ఆమె అజ్ఞానానికి నిదర్శనం అన్నారు. గత ప్రభుత్వంలో యాదాద్రి, బాసర, రాజరాజేశ్వరి దేవాలయాలు అభివృద్ధి చేసుకోలేదా అంటూ ఆయన ప్రశ్నించారు. దక్షిణ తెలంగాణ లోని పాలమూరు తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి దేవస్థానం అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తే మీకెందుకు కడుపు మంట అని ఆయన విమర్శించారు. శ్రీ కురుమూర్తి కొండకు వచ్చే వృద్ధులు, వికలాంగ భక్తులు స్వామిని దర్శించుకోలేక కొండ దిగువ రాజగోపురం ముందు మొక్కుతూ వెళ్ళిపోతున్నారని అలాంటి భక్తులకు స్వామివారి దర్శనం కోసం ఎలిమినేటర్ కారిడార్ తోపాటు ఘాట్ రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నిధులు కే కేటాయింపులో స్థానిక ఎమ్మెల్యే జిఎంఆర్ ఎంతో శ్రమించిఆలయ అభివృద్ధికి అధిక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తుంటే ఎందుకు విమర్శలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం పేరిట ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసింది గుర్తుకు రాలేదా ,మా ప్రాంత ప్రజల ఇలవేల్పు అయిన శ్రీ కురుమూర్తి స్వామి అభివృద్ధి కి ప్రజా ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తుందని, ఎవరెన్ని విమర్శలు చేసినా ఆలయ అభివృద్ధిలో స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి కృషి మరువలేనిదని ఆయన తెలిపారు. గత పది సంవత్సరాలలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని నిధులు కేటాయించకుండా నత్త నడకన పనులు సాగుతున్నది పాలమూరు ప్రజలకు తెలుసునన్నారు. ఈ ప్రభుత్వం 200 కోట్లు మంజూరు చేసి పనులకు శ్రీకారం చుట్టిందని ఆయన తెలిపారు. మరో మారు శ్రీ కురుమూర్తి స్వామి ఆలయం పై రాజకీయం విమర్శలు చేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో మార్కెట్ చైర్మన్ కథలప్ప, పార్టీ మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి, పాలకమండలి సభ్యులు భాస్కరాచారి, శేఖర్, బాదం వెంకటేశ్వర్లు, నాయకులు అనిల్ రెడ్డి, ఎద్దుల మధుసూదన్ రెడ్డి, మల్లికార్జున్ ఉన్నారు.

## బీచుపల్లి కృష్ణా నది లో దూకి వ్యక్తి బలవత్మరణం





**అలంపూర్ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా ఎర్రవల్లి మండలం బీచుపల్లి కృష్ణా నది పరివాహ ప్రాంతంలో గురువారం మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. వనపర్తి మండలం కాశీం నగర్ గ్రామానికి చెందిన ఎద్దుల వెంకటేష్ (వయస్సు 35) తన గ్రామం నుండి బైక్‌పై బీచుపల్లి కృష్ణా నది బ్రిడ్జి వద్దకు చేరుకున్నాడు. ఆ సమయంలో తన మొబైల్ ఫోన్ ద్వారా సెల్ఫ్ వీడియో తీసి తాను చనిపోతున్నానని తన బంధువులకు పంపించాడు. వీడియో అందుకున్న కుటుంబ సభ్యులు వెంటనే వనపర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, సమాచారం అందుకున్న ఇటిక్యాల పోలీస్ అధికారులు, ఎస్డిఆర్ఎఫ్ జట్టు సహాయంతో కృష్ణా నదిలో గాలింపు చర్యలు ప్రారంభించారు. ఈ సందర్బంగా ఇటిక్యాల ఎస్సై రవి మాట్లాడుతూ...ఎద్దుల వెంకటేష్ వ్యక్తిగత కారణాలవాళ్ళ బీచుపల్లి కృష్ణానది నందు దూకి బలవత్మరణానికి పాల్పడ్డాడు. మృతదేహం కోసం గాలింపు చర్యలు చేపట్టాం అని అన్నారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేని: మరికల్ సీఐ రాజేందర్ రెడ్డి

**- క్యాండిల్ ర్యాలీతో పోలీస్ అమరవీరులకు నివాళులు మరికల్ మండల యువకులు**



**మరికల్ సూర్య న్యూస్:** జిల్లా ఎస్పి డాక్టర్ వినీత్ %ఖూా% ఉత్తర్వుల మేరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ (పోలీస్ ఫ్లగ్ డే) వారోత్సవాల్లో భాగంగా మరికల్ మండల పోలీస్ స్టేషన్ నుండి ఇందిరా గాంధీ చౌరస్తా వరకు పోలీసులు యువత అందరూ కలిసి క్యాండిల్ ర్యాలీ నిర్వహించి పోలీస్ అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ నివాళు లర్పించడం జరిగింది.ఈ సందర్భంగా మరికల్ సీఐ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాల రక్షణలో శాంతిభద్రతల పరిరక్షణలో నిబద్ధతతో బాధ్యతలు నిర్వర్తిస్తూ విధి నిర్వహణలో భాగంగా పోలీసులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సంఘవిద్రోహశక్తులచే పోరాడి వీర మరణం పొందిన పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ జోహార్ పోలీస్ అమరవీరులకు జోహార్ జోహార్ అంటూ క్యాండిల్ ర్యాలీ నిర్వహించి పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాము, మరికల్ పోలీసులు. ఎస్ సూర్య మోహన్ రెడ్డి తో యువకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి - సిపిఎం డిమాండ్



**ఉప్పునుంతల, సూర్య న్యూస్:** ఉప్పునుంతల మండలంలో మొంథా తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాల కారణంగా పలు గ్రామాల్లో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. చేతికొచ్చే పంట నీటిలో మునిగిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండల తహసిల్దార్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి చింతల నాగరాజు మాట్లాడుతూ, “రెవెన్యూ మరియు వ్యవసాయ శాఖ అధికారులు నష్టపోయిన రైతుల పొలాలను సందర్శించి అంచనా వేయాలి. నష్టపరిహారం ఎకరాకు ?30,000 చొప్పున ప్రభుత్వం అందజేయాలి” అని కోరారు. ఆయన తెలిపారు, “రైతులు వేసుకున్న పత్తి, మొక్కజొన్న, వరి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఆరుగాలం కష్టం చేసి పండించిన పంటలు కోతకు సిద్ధమైన సమయంలో భారీ వర్షాలు రావడంతో నీటిలో మునిగిపోయాయి. దీంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు” అని అన్నారు.ఈ సంవత్సరం జూలై నుండి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడంతో రైతులు అప్పులు తెచ్చి పెట్టుబడి చేసిన ఖర్చు కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, ప్రధానమంత్రి రైతు భరోసా నిధితో పాటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక సాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గొడుగు చంద్రయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేలమట్టమైన వరి పంటను పరిశీలిస్తున్న ఏవో నరేందర్.

**- వర్షానికి దాదాపు 40ఎకరాలు వరి వేరుశనగ పంట నష్టం**





**మహమ్మదాబాద్,సూర్య న్యూస్:** గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా మండలంలోని పలు గ్రామాల్లో వరి వేరుశనగ పంటలు నష్టాల పాలు కావడంతో,మండల వ్యవసాయాధికారి నరేందర్ ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించారు.వ్యవసాయ అధికారి నరేందర్ మాట్లాడుతూ,రైతులకు తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు.ఇప్పటి వరకు దాదాపుగా 40,ఎకరాల వరి, వేరుశనగ పంటలను అంచనా వేయడం జరిగింది.అదే విధంగా పొలం మడులలో వర్షం నీరు నిలువ ఉండకుండా కాలువల ద్వారా బయటకు పంపించాలి.కింద పడిన వరిని కట్టలుగా కట్టుకోవాలి.దీని వల్ల గింజరంగు మారకుండా ఉంటుంది. కోతకు సమయం ఉన్న వరిలో తెగుళ్ల నివారణకు 2 గ్రాముల సాఫ్ మందును పిచికారి చేయాలి. కోతకు సిద్దంగా ఉన్న వరి పంటపైన 5శాతం ఉప్పు ద్రావణం పిచికారి చేసుకోవాలి దీని వల్ల మొలక శాతాన్ని తగ్గించవచ్చు.అని తెలిపారు.మండల వ్యవసాయ అధికారి ఏవో నరేందర్,వ్యవసాయ విస్తరణ అధికారి నికిత,రైతులు పాల్గొన్నారు.

## నేడు పర్వతాపూర్ కు ఎమ్మెల్సీ రాక

**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లిమండల పరిధిలోని పర్వతాపురం గ్రామానికి శుక్రవారం ఉదయం 10 గంటల ప్రాంతంలో ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి రానున్నారు, ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల ద్వారా అండర్ డ్రైనేజీ నిర్మాణం కొరకు ఎమ్మెల్సీ భూమి పూజ చేయనున్నారు.

## ధాన్యం కొనుగోళ్లపై ఫిర్యాదులకు కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు



**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** వానాకాలం సీజన్ 2025- 26 సం.కు ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు,ఏదైనా సమస్యల ఫిర్యాదుల కోసం ఫోన్ నెంబర్ కు 7995050811 తెలియచేయవచ్చని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఒక ప్రకటన లో తెలిపారు ధాన్యం విక్రయించే రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాల ప్రకారం ధాన్యం శుభ్రం చేసి, తేమ శాతం 17% లోపు ఉన్నపుడు కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని కలెక్టర్ రైతులకు సూచించారు.

## వీరప్పయ్య దేవస్థానం నూతన కాంప్లెక్స్ సెటర్లకు లక్కీ డిప్ కు ఎండుమొంటుకు ఎలాంటి సంబదం లేదు

### ఆలయ ఈవో.తిరుమల్ కోమల్



**దేవరకద్ర సూర్య న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రం లోని శ్రీ విరప్పయ దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాట్ చేస్తున టువంట్ నూతన కాంప్లెక్స్ సెటర్లకు సంబంధించి లక్కీడిప్ కు దేవస్థానం ఎండోమెంట్ కి ఎలాంటి సంబంధం లేదని. ఆలయ ఈవో తిరుమల కోమల్ అన్నారు. ఈ సందర్భంగా సూర్య న్యూస్ తో వారు ముఖాముఖి మాట్లాడుతూ. వీరప్పయ దేవస్థానం ఆధ్వర్యంలో నూతనగా ఏర్పాట్లు చేసేటటువంటి సెటర్లకు లక్కీడిప్ వేసుకోవాలి అనుకుంటే మొదటగా. దేవస్థానం రూల్స్ అగ్రిమెంట్ ప్రకారం వేసుకోవాలని మాకు ఎలాంటి సమాచారం లేకుండా చేసుకోవడం. ఎండోమెంట్కు సంబంధం లేదని ఎండోమెంట్ ఆధ్వర్యంలో వేసుకోవాలనుకుంటే స్థానిక తహసిల్దార్ దేవస్థానం ఇన్స్పెక్టర్ స్థానిక ఎస్సై ఆలయ ఈవో ఆధ్వర్యంలో వేసుకోవాలని దేవస్థానం ఆధ్వర్యంలో లక్కి డీప్ లు ఉంటాయని వారు అన్నారు.

## యువతకు అండగా నిలుస్తున్న సాగర సంగం మండల అధ్యక్షులు రామాంజనేయులు



**దేవరకద్ర సూర్య న్యూస్ :** దేవరకద్ర మండల పరిధిలోని వెంకటయ్య పల్లె గ్రామానికి చెందిన ప్రజా సేవకుడు యువ నాయకుడు సకెరీ రామాంజనేయులు. దాదాపుగా తన సొంత గ్రామం అభివృద్ధి కోసం మరియు గ్రామ యువకుల కోసం. నిరంతరం కృషి చేస్తూ యువకులను విద్యార్థులకు చేయుతనందిస్తూ గ్రామంలోని తన సొంత ఖర్చులతో కరిటే నేర్పిస్తూ ప్రతి విద్యార్థి దృఢంగా ధైర్యంగా ముందుకు చదువుతోపాటు రాణించాలంటూ ప్రోత్సహిస్తూ నేడు విద్యార్థులను గ్రామ స్థాయి నుండి జిల్లా రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపే వరకు విద్యార్థులకు ప్రోత్సహిస్తూ వేన్నంటూ ఉన్నాడు 50 మంది విద్యార్థుల్లో రాష్ట్రస్థాయిలో క్రెడిట్ పోటీలో పాల్గొనగా 15 మంది విద్యార్థులకు బంగారు పథకాలు పదిమంది విద్యార్థులకు సిల్వర్ పథకాలు. ఐదుగురికి బ్రౌన్ బెల్టు సాధించారని. వారు అన్నారు మరియు నేడు గత రెండు రోజుల క్రితం వారి సాగర సంగమం నుండి యువ నాయకుడు రామాంజనేయులు చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలను గుర్తించి సాగర సంగం దేవరకద్ర మండల అధ్యక్షులుగా వారిని నియమించారని తెలియజేశారు.దేవరకద్ర మండల సాగర సంగం కి. అభివృద్ధి కొరకై నాపై నమ్మకం ఉంచి పదవి ఇచ్చినందుకు. నమ్మకంతో కృషి చేస్తానని ఏం పనులు ఉన్నా వెన్నంటు ఉండి ముందుకు తీసుకెళ్తానని వారు తెలియజేశారు.

## త్రైపాక్షిక ఒప్పందం చేయాలి

**- నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్.**



**గద్వాల టౌన్ సూర్య న్యూస్:** విత్తనపత్తి రైతులతో మొదటి నుండి త్రైపాక్షిక ఒప్పందాలు చేసుకోవాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి మొదటి నుండి డిమాండ్ చేస్తూ పోరాటం చేస్తున్నామని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ అన్నారు. గురువారం నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో బాధిత రైతులు లేకుండా కంపెనీలు మరియు ఆర్గనైజర్లు కుమ్మక్కై సమావేశం ఏర్పాటు చేసుకొని కొత్త డ్రామాకు సిద్ధమయ్యారని మండిపడ్డారు. బాధితులైన రైతులు లేకుండా సమావేశం నిర్వహించడం సిగ్గుచేటు అన్నారు. మొదటి నుంచి నడిగడ్డ హక్కుల పోరాట సమితి రైతుల పక్షాన పోరాడుతూ ఆర్గనైజర్ల మోసాలను ప్రశ్నించిందన్నారు. రైతులతో త్రైపాక్షిక ఒప్పందాలు చేసుకోవాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి తరపున మొదటి డిమాండ్ చేస్తున్నప్పటికీ ఆర్గనైజర్లు మాత్రం రైతులను నయవంచనకు గురిచేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం కంపెనీల నుండి ఆర్గనైజర్లకు రావాల్సిన పేమెంటు రాకపోవడంతో మళ్లీ రైతులను అడ్డం పెట్టుకొని కొత్త డ్రామాకు సిద్ధమయ్యారని,ఇప్పుడు మాత్రం రైతులపై ఆర్గనైజర్లు కపట ప్రేమను వలకబోస్తున్నారని అన్నారు. గతంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కంపెనీ ప్రతినిధులు మరియు ఆర్గనైజర్లు కలిసి రైతులు ఎంతవరకు పంట పండించినా కూడా ఆ పంటను పూర్తి మొత్తంలో తీసుకుంటామని హామీ ఇచ్చారని ఆ హామీని వెంటనే అమలుపర్చాలని డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరగకపోతే త్వరలోనే భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా కార్యదర్శి లవన్న, మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు, మండల నాయకులు మీసాల కిష్టన్న, గోపాల్, బీచుపల్లి, గొర్ల తిమ్మప్ప,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మాల వీరేష్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన డ్రైవర్లు

**- రూ. 36 వేల ఆర్థిక సహాయం**



**ఐజ సూర్య న్యూస్ :** గత కొన్ని రోజుల క్రితం ద్విచక్ర వాహనం ప్రమాదంలో మరణించిన ఐజ మాల వీరేష్ కుటుంబానికి జోగులాంబ గద్వాల జిల్లా యూనియన్ అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్, అయిజ మండల డ్రైవర్ల యూనియన్ వారి సహాయంతో రూ. 36 వేల రూపాయలను చనిపోయిన మాల వీరేష్ భార్య సుజాతకు, వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా డ్రైవర్ల యూనియన్ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ, ద్విచక్ర వాహనం ప్రమాదంలో చనిపోయిన మాల వీరేష్ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని అన్నారు. ప్రమాదంలో మరణించిన మాల వీరేష్ కేసు పోలీసులు త్వరగా చేదించి వారి కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. రాత్రి సమయంలో వాహనాన్ని ఢీ కొట్టి తెలియకుండా ఉన్న వ్యక్తిని పోలీసులు గుర్తించి అతనిని కఠినంగా శిక్షించాలని తెలిపారు. బింగి దొడ్డి దగ్గర జరిగిన మాల వీరేష్ ప్రమాదంలో జిల్లా ఎస్పీ సీరియస్ గా తీసుకొని అతని కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. వీరి కుటుంబానికి అందరం కలిసికట్టుగా అండగా ఉండి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఐజ డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు తిరుమలేష్,ఉపాధ్యక్షులు నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## అందరికి ఆదర్శం.అయ్యప్ప స్వాముల దీక్ష.



**ఐజ సూర్య న్యూస్ :** అన్ని దానాల్లో అన్నదానం గొప్పదానం. సనాతన హైందవ ధర్మ పరిరక్షణలో అయ్యప్ప, శివ, గోవిందా, హనుమాన్, స్వాములు మరియు భవాని మాతలుఆదర్శప్రాయులు. భిక్ష వితరణ అనంతరం బీజేపీ జోగులాంబ గద్వాల జిల్లా మాజీ అధ్యక్షులు %ూ%.రామచంద్రారెడ్డి మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలోని అయ్యప్ప స్వామి గుడి మరియు గుంత రామేశ్వర స్వామి దేవాలయాల్లో, కట్టక్రింద తిమ్మప్పస్వామి దేవాలయాలలో ప్రతి సంవత్సరం భక్తి-శ్రద్ధలతో మాలధారణ చేసి, నియమ నిష్ఠలతో వ్రతాచరణ చేపట్టే శివ స్వాములు, అయ్యప్ప భక్తులు, గోవిందా స్వాములు అమ్మవారి ఉపాసకులు సనాతన హైందవ ధర్మ పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారు. కేవలం అయిజ మండలంలోనే ఏటా వేలాదిమంది స్వాములు మాల ధరిస్తూ, భక్తి భావంతో నియమాలు పాటిస్తూ, సమాజంలో ధర్మం, నియమం, సేవ, సమానత్వం వంటి సనాతన విలువలను ప్రజలకు చేరవేస్తున్నారు. ఆచార వ్యవహారాలు మాత్రమే కాకుండా, జీవన విధానం ద్వారా దేవనురాగం, అనాదరవధానం, ధర్మ గౌరవం అందరికీ ఉదాహరణగా నిలుస్తున్నారు. ఈ దీక్షలు అనేది కేవలం పూజా ప్రక్రియ కాదు. దీక్షలలో సైన్స్ కూడా ఉన్నది అని, అది మనస్సును మార్చే, మన జీవన మార్గాన్ని సనాతన ధర్మ దిశగా నడిపించే పవిత్ర సాధన. శివ స్వాములు, అయ్యప్ప స్వాములు, అమ్మవారి భక్తులు తమ ప్రవర్తన, భక్తి, సేవా భావంతో సమాజానికి ఒక స్ఫూర్తి," అని అన్నారు. ఇలాంటి స్వాములకు భిక్ష ఇవ్వడం అనేది కేవలం భౌతిక సహాయం కాదు, అది భక్తికి ఇచ్చే గౌరవం, ధర్మానికి ఇచ్చే సేవ. ఇలాంటి పవిత్ర సేవల ద్వారా మనం ధర్మ రక్షణలో భాగస్వాములు కావచ్చు" అని అన్నారు. "ప్రతి హిందువు కనీసం వారం లో ఒక రోజైన దేవాలయ సేవల్లో ఉండాలని దైవపూజలో, పండగ వేడుకల్లో, గోవు పరిరక్షణలో పాల్గొంటూ సనాతన ధర్మాన్ని కాపాడాలి అని సనాతన ధర్మాన్ని రక్షించడం అంటే మన గౌరవాన్ని, మన భవిష్యత్తును రక్షించడం" అని అన్నారు. ఓం నమః శివాయ,జై దుర్గామాతా స్వామియే శరణం అయ్యప్ప? గోవిందా గోవిందా. ఈ కార్యక్రమంలో కంపాటి భగత్ రెడ్డి, భీమ్సేన్ రావు, వీరయ్య చారి, లక్ష్మణ్ గౌడ్, బి.వెంకటేష్, రామకృష్ణ, రాజశేఖర్, ఖుషి, తెలుగు నరసింహులు, కృష్ణ సంతోష్, బసనగౌడ్ అయ్యప్ప స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి - డీఎస్పీ నల్లపు లింగయ్య



**దామరగిద్ద సూర్య న్యూస్ :** వార్షిక తనిఖీల్లో భాగంగా డీఎస్పీ నల్లపు లింగయ్య గురువారం రోజు దామరగిద్ద పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు.అలాగే స్టేషన్ నిర్వహణ, రికార్డుల నిర్వహణ విధానాలు, పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతిపై సమీక్ష చేపట్టారు.స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, సిబ్బందికి అందుబాటులో ఉన్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ... మండల పరిధిలో నేరాల నియంత్రణపై పటిష్ట చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదులు, పౌరుల పట్ల మర్యాదగా, స్నేహపూర్వకంగా వ్యవహరించాలి అని తెలిపారు. ఫిర్యాదులు పెండింగ్లో ఉండకుండా త్వరగా పరిష్కారం చూపాలని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ముందస్తు ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పాత నేరస్తులు రౌడీషీటర్స్, సస్పెక్ట్ పర్సన్స్ పై నిఘా ఉంచాలని, వాళ్ల వివరాలు సేకరించి నిరంతరం తనిఖీ చేస్తూ ఉండాలని తెలిపారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమ కేటాయించిన గ్రామాల్లో విధిగా పర్యటించాలని ప్రజలతో మమేకమవుతూ ప్రజా సమస్యలు తెలుసుకోవాలని సూచించారు. పోలీస్ సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకుని ఎస్పీ దృష్టిలో ఉంచి సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని డిఎస్పీ తెలిపారు. పోలీస్ సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని సాంకేతిక వ్యవస్థపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. విధుల్లో సమర్థతతో నేరాల నియంత్రణకు కృషి చేయాలి. ముఖ్యంగా మహిళలు, పిల్లలకు సంబంధించిన కేసుల్లో త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి అని తెలిపారు. ఈ తనిఖీల్లో సీఐ శివశంకర్, ఎస్సై రాజు, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వరి పంట నష్ట పోయిన రైతులకు నష్టపరిహారం అందించాలి



**గోపాలపేట సూర్య :** అకాల వర్షాలకు కారణంగా వరి పంట నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించాలని బిజెపి మండల అధ్యక్షుడు పెద్దిరెడ్డి తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు వర్షాల కారణంగా వరి పంట కిందికి ఒరిగి నష్టపోయిన పంటలను బిజెపి ఆధ్వర్యంలో పరిశీలించారు వడ్లు చేతికి వచ్చే పరిస్థితి లేదు అని తెలంగాణ రాష్ట్రంలో ఫసల్ బీమా యోజన కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం అమలు చేయడం లేదని పేద మధ్యతరగతి రైతాంగానికి ప్రతి ఎకరాకు 15 వేల రూపాయలు పంట నష్టపరిహారం అందుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఈ యొక్క స్కీమును ఇంప్లిమెంట్ చేయడం లేదని కనీసం 10,000 రూపాయలు ప్రతి ఎకరాకు రైతుకు నష్టపరిహారంఅందే వరకు బిజెపి పార్టీ పోరాటం చేస్తుందని మండల ఇన్చార్జి బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి కదిరి మధు యాదవ్ అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు రేవల్లి మండల ఇంచార్జి గంధం ప్రవీణ్ కుమార్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు వాలిదాస్ సురేష్ గౌడ్ మండల కోశాధికారి అనురాగం మండల మాజీ ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి కార్యవర్గ సభ్యులు ధర్మేందర్ ఎస్టీ మోర్చా అధ్యక్షులు రాజేందర్ తదితరులున్నారు.

## జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా "రన్ ఫర్ యూనిటీ"



**రాజోలి సూర్య న్యూస్:** జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో రాజోలి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమం నిర్వహించబడనుంది. ఈ సందర్భంగా రాజోలి ఎస్ఐ ప్రజలకు, యువతకు, వివిధ శాఖల అధికారులకు, సిబ్బందికి పిలుపునిస్తూ జాతీయ ఐక్యతను ప్రతిబింబించే ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం శుక్రవారం ఉదయం 7:00 గంటలకు రాజోలి గాంధీ చౌక్ నుండి ప్రారంభమవుతుంది. దేశ ఐక్యత, సమగ్రతకు చిహ్నంగా ఈ రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం విస్తృతంగా నిర్వహించేందుకు పోలీసులు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్ ఐ గోకారి తెలిపారు.

## 100 పడకల ఆస్పత్రిని సందర్శించిన అధికారులు..



**ఉండవల్లి సూర్య న్యూస్ :** అల్లంపూర్ చౌరస్తాలోని వంద పడకల ఆస్పత్రి లో ఉన్న సమస్యలను పరిశీలించేందుకు మండల అభివృద్ధి అధికారి తిరుపతయ్య పంచాయతి కార్యదర్శి ధనుర్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆస్పత్రిలో వీధి దీపాలు లేకపోవడంతో ఉన్నతాధికాలా ఆదేశాల మేరకు పరిశీలించి వీధి దీపాలను వేయించారు. ఆసుపత్రిలో రోగులకు ఇబ్బందులు లేకుండా పుల్లూరు గ్రామపంచాయతీ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవడం జరిగిందని వారు తెలిపారు. నీటి సమస్య పరిశుభ్రత పరివేక్షణ నిత్యం చేస్తున్నట్లు అధికారుల వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

## అంధకారంలో బసాపురం గ్రామం.. నాలుగు నెలల నుంచి వీధిలైట్ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామ ప్రజలు...



**ఉండవెల్లి సూర్య న్యూస్ :** మండల పరిధిలోని బసాపురం గ్రామంలో వీధి దీపాలు లేక గ్రామం అంతా చిమ్మ చీకటితో అంధకారంలో నెట్టు ఉంది. రాత్రి వేళలో గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటూ చీకటిలో బయటికి వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు తెలిపారు. నాలుగు నెలల నుంచి ఇబ్బందులు పడుతున్న స్థానిక అధికారి స్పందించడం లేదని విమర్శలు ఉన్నాయి. పరిశుద్ధ కార్మికులు కూడా చెత్త సేకరణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు స్థానికుల పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శ సమయపాలన పాటించకుండా తమ ఇష్టం వచ్చినప్పుడు రావడం పోవడం జరుగుతుందని ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో పంచాయతీ కార్యదర్శి విధుల నిర్వహణలో సమయానికి రావడం లేదని విమర్శలు ఉన్నాయి. గ్రామంలోని బీసీ కాలనీలో మురికి నీరు నిలువ చేరి ఈగలు దోమలు వ్యాప్తి చెందుతున్నట్లు ఆ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా సంబంధాధికారులు స్పందించి గ్రామంలోని సమస్యలను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. మండల అభివృద్ధి అధికారి తిరుపతన్న సూర్య రిపోర్టర్ ఫోన్ ద్వారా తెలియపరచగా. గ్రామంలో వీధి దీపాలు వెలిగించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారి నిర్లక్ష్యాన్ని లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు.

## తహసిల్దార్ కు వినతి.



**కల్వకుర్తి సూర్య న్యూస్:** కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన గారెల తిరుపతి ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తన ఇల్లు కూలిపోయిందని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని కోరుతూ బుధవారం కల్వకుర్తి తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ ఇబ్రహీం కు గ్రామస్తులు తాళ్ల సురేష్ గౌడ్ తో కలిసి వినతి పత్రం అందజేశారు. తనకు ముగ్గురు పిల్లలు ఉన్నారని, కూలి పనులకు వెళ్లి జీవనం సాగిస్తున్నానని తెలిపారు, ఇంటి నిర్మాణం చేసుకునేందుకు స్తోమత లేదని, ప్రభుత్వపరంగా ఆదుకోవాలని తాహసిల్దార్ ను కోరారు.

# పీఎం ధన్ ధాన్య కృషి యోజన

**- పథకం వార్షిక ప్రణాళిక పై కలెక్టర్ సమీక్ష**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం అమలుకు వార్షిక ప్రణాళిక తయారీ పై గురువారం కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ తో కలిసి లైన్ డిఫార్ట్ మెంట్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ముందుగా అనుకున్నట్లు సహజ సేంద్రీయ వ్యవసాయాన్ని విస్తరించడం, రైతుల ఆదాయం, గ్రామీణ జీవనోపాధికి మద్దతు ఇస్తూ స్థిరమైన వాతావరణ స్థితిస్థాపక వ్యవసాయాన్ని స్వీకరించడమే లక్ష్యంగా ప్రణాళికను రూపొందిం చాలన్నారు. అయితే జిల్లాలో ఆ పథకం అమలుకు సంబంధిత శాఖల అధికారులు తమ తమ శాఖలకు సంబంధించిన అన్ని పారామీటర్లు ఉండేలా చూసుకోవాలన్నారు. బేస్ లైన్ సర్వే లో పూర్తి వివరాలు నమో దు చేసి, వార్షిక ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. ఆయా శాఖల పురోగతికి సంబంధించి వార్షిక ప్రణాళికతో పాటు ఐదేళ్ల కోసం ముందస్తు సమగ్ర ప్రణాళికను కూడా తయారు చేయాలని ఆమె తెలిపారు. వ్యవసాయ శాఖ, పశు సంవర్ధక,పాడి పరిశ్రమ, మత్స్య, హార్టికల్చర్ శాఖల అధికారులు తమ తమ శాఖల పూర్తి వివరాలతో సమగ్ర ప్రణాళిక తో పాటు డాక్యు మెంటరీ, అలాగే పీ పీ టీ ని తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆ పథకం నోడల్ అధికారి సాయి బాబా, డిఆర్డిఓ మొగులప్ప, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, జిల్లా మత్స్యశాఖ అధికారి రహమాన్, నాబార్డ్ జిల్లా మేనేజర్ షణ్ముఖ చారి, ఎల్ డి ఎం విజయ్ కుమార్, నీటిపారుదల శాఖ ఈ. ఈ. బ్రహ్మానందరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి,పశుసంవర్ధక శాఖ అధికారి ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన.రైతులకు ప్రభుత్వం తరపున పరిహారం అందేలా చూస్తా..

**- కల్వకుర్తి. ఎమ్మెల్యే. కసిరెడ్డి నారాయణరెడ్డి.**



**వెల్దండ. సూర్య న్యూస్ :** ఇటీవల కురిసిన తుఫాన్ వర్షం కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తరపున నష్టపరిహారం అందేలా చూస్తానని. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని చెదురుపల్లి . వెల్దండ. గ్రామంలోని. తుఫాన్. వర్షం తో దెబ్బతిన్న పంటలను పరిశీలించి రైతులు అధైర్య పడవద్దు అన్ని విధాల ఆదుకుంటామని. ఆయన అన్నారు. అదేవిధంగా బైరాపూర్. వద్ద తెగిపోయిన కాలువ. రోడ్డును పరిశీలించి అధికారులతో మాట్లాడి త్వరతగతిన పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో. పొల్యూషన్ బోర్డ్ మెంబర్. బాలాజీ సింగ్. మార్కెట్ కమిటీ చైర్మన్. మనీలా సంజీవ్ యాదవ్. మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి. కాంగ్రెస్ మండల అధ్యక్షులు. మోతిలాల్ నాయక్. సింగిల్ విండో డైరెక్టర్ వెంకటయ్య గౌడ్. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు. శ్రీను. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు భరత్. నాయకులు. రాజు యాదవ్. వెంకటయ్య యాదవ్. అలీ. మైనార్టీ సంఘం మండల అధ్యక్షులు రషీద్. క్రిస్టల్. పుల్లయ్య. రైతులు పాల్గొన్నారు.

## పరిశ్రమల స్థాపనకు గడువులోగా అనుమతులు మంజూరు చేయాలి

**- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**



**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** జిల్లాలోని పరిశ్రమల స్థాపనకు వివిధ శాఖల నుంచి అనుమతులను గడువులోగా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వి.సి.సమావేశం మందిరం లో ఏర్పాటు చేసిన జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక మండలి సమావేశంలో జిల్లా కలెక్టర్ సమావేశంలో పరిశ్రమలకు సంబంధించిన సమస్యలపై క్షుణ్ణంగా చర్చించడం జరిగింది. టీ ప్రైడ్ పథకం కింద షెడ్యూల్ కులాలకు చెందిన ఇద్దరికి ,షెడ్యూల్డ్ తెగలకు చెందిన 6 గురికి వాహన పెట్టుబడి సబ్సిడీ మంజూరు కు కమిటీ ఆమోదం తెలిపింది. సమావేశం లో సి.ఎస్.ఆర్.కింద ప్రభుత్వ పాఠశాలల్లో,పి.హెచ్. సి లలో సదుపాయాలు,వైద్య పరికరాలు ,వసతులకు నిధులు మంజూరు చేయాలని వివిధ పరిశ్రమలకు చెందిన ప్రతినిధులను కలెక్టర్ కోరారు.సమావేశంలో స్నేహా ఫార్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సి.ఎస్.ఆర్ కింద అడ్డాకుల పి.హెచ్.సి.కి లక్ష 80 వేల రూ.ల విలువైన వైద్య పరికరాలు, సౌత్ ఆసియా సిరామిక్స్,బాలానగర్ వారు మహమ్మదా బాద్ పి.హెచ్.సి కి 5 లక్షల రూ.ల విలువైన వైద్య పరికరాలు జిల్లా కలెక్టర్ కు అంద చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ యాదయ్య,టి.జి. ఐ ఐ సి డిప్యూటీ జోనల్ మేనేజర్ గణేష్,వివిధ శాఖల అధికారులు,పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేటి భారత్ ఏక్తా యాత్రను విజయవంతం చేద్దాం

**- పి.శ్రీనివాస్ రెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షులు**



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ఈరోజు భారత్ ఏక్తా యాత్ర కార్యక్రమం మేర యువ భారత్ సంస్థ వారిచే నిర్వహిస్తామని కావున పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా బిజెపి జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి గురువారం ఓ ప్రకటనలో కోరారు .ఈ కార్యక్ర క్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్, ఎస్పీ ,పార్లమెంట్ సభ్యురాలు డికె అరుణపాల్గొంటారని తెలిపారు.ఈ ర్యాలీఉదయం 9 గంటలకు జిల్లా కేంద్రంలోని స్టేడియం గ్రౌండ్ నుంచిప్రారంభమై బస్టాండ్ ,అశోక్ టాకీస్ చౌరస్తా, గడియారం చౌరస్తా, తెలంగాణ చౌరస్తా మీదుగా భాలుర కలశాల మైదానం లో ముగింపు కార్యక్రమం ఉంటుంది .నగర పౌరులు యువత వివిధ కుల సంఘాల నాయకులు, కార్యవర్గ సభ్యులు , పార్టీలకతీతంగా జరిగే ఈ కార్యక్రమం కావున అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా వారు కోరారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, రాజాపూర్, మూసాపేట, దేవరకద్ర రూరల్

వనపర్తి జిల్లా : వనపర్తి ప్రతినిధి, వనపర్తి, వనపర్తి రూరల్, కొత్తకోట, పాన్‌గల్, ఖిల్లఘణపురం,

నాగర్‌కర్నూల్ జిల్లా : అమ్రాబాద్, పదర, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,

జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, గట్టు, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757